www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
04.09.2024
సంపుటి:2 సంచిక:312

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



## రాహుల్, ఖర్గేతో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ భేటీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీతో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ మంగళవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. తాను కాంగ్రెస్ అగ్రనేతలను మర్యాదపూర్వకంగా కలిశానని, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇరు పార్టీలు త్వరలో చర్చలు ప్రారంభిస్తాయని జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తెలిపారు. ఖర్గే, రాహుల్

..మిగతా 2 లో

# కేసీఆర్ కు మానవత్వం ఉందా?

## పరామర్శకు కూడా తీరిక లేదా?

- ప్రతిపక్షంలో ఉన్నా అంతే.. పాలక పక్షంలో ఉన్నా అంతేనా?
- తాగి ఇంట్ల పండిండా..! 80 వేల పుస్తకాలు చదివినోనికి సోయి లేదా?
- వరదలతో తెలంగాణ మునిగితే కేటీఆర్ జల్సాలు చేస్తున్నాడు
- చెరువులు ఆక్రమించినోళ్లను వదిలిపెట్టం
- జిల్లాల్లోనూ హైదరాబాద్ తరహా హైడ్రా :సీఎం రేవంత్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మహబూబాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి వరదలపై చేసిన సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా తరహాలో ప్రతి జిల్లాలోనూ ఒక వ్యవస్థను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించారు. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం అని.. చెరువుల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆక్రమణలకు పాల్పడినది ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి. మాజీ మంత్రి ఆక్రమణ వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయనే ఫిర్యాదులు వచ్చాయి. అమెరికాలో జల్సాలో మునిగి తేలుతున్న ఆయన.. ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నడు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా హరీష్ రావు ఖమ్మం పర్యటనకు పోయిండు. ఖమ్మం మాజీ మంత్రి ఆక్రమణలపైన తొలగింపునకు హరీష్ రావు సహకరిస్తారా? 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరం. జిల్లాలో నలుగురు చనిపోయారు. అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 680 మందికి పునరావాసం కల్పించాం. సీతారామ తండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం. ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను ఒకే ప్రాంతానికి తరలించి అదర్శ కాలనీ నిర్మించాలని కలెక్టర్ కు ఆదేశించాం. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం అందిస్తాం. తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ రాశాం. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధాన మంత్రిని కోరుతున్నాం. వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన

..మిగతా 2 లో

### కేసీఆర్ ఏనాడైనా పరామర్శకు వచ్చారా?

వరదలు వచ్చినప్పుడు కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా పరామర్శకు వచ్చారా..? మాసాయిపేటలో పసిపిల్లలు చనిపోతే కేసీఆర్ పరామర్శించలేదు. హైదరాబాద్ శివారులో పశు వైద్యురాలిని హత్యచేస్తే వెళ్లి చూడలేదు. మానవత్వం లేని మనిషి కేసీఆర్. ప్రతిపక్ష నేత ఎక్కడున్నాడు? ఎందుకు మాట్లాడటం లేదు? స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలి" అని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు.

### వరద బాధితులకు ప్రభుత్వ ఉద్యోగుల భరోసా

- ఒక రోజు వేతనం విరాళం
- 130 కోట్లు సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత



### ఆకేరు వాగుపై వంతెన నిర్మిస్తాం



# కాల్పులతో దద్దరిల్లిన బస్తర్

- 9 మంది మావోయిస్టులు మృతి
- విచారణకు పిలవకుండా ఆపండి

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**


ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతం మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. దంతెవాడబీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలతో జరిగిన కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతాబలగాలను చూసిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు చేపట్టాయి. ఉదయం 10.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు 9 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమైనట్లు తెలిపారు. మృతుల సంఖ్య

..మిగతా 2 లో

# తెలంగాణలో విద్యా కమిషన్

- ఒక చైర్మన్, ముగ్గురు సభ్యులతో కలిపి విద్యావిధానంలో సమూల మార్పులు
- ప్రభుత్వానికి విలువైన సలహాలు ఇవ్వనున్న కమిషన్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రేవంత్ ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రీప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీకి ఈ కమిషన్ ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిషన్‌లో ఒక ఛైర్మన్, ముగ్గురు సభ్యులు ఉండనున్నారు. కమిషన్ ఛైర్మన్, సభ్యులను ప్రభుత్వం త్వరలోనే నియమించనుంది. ఛైర్మన్, సభ్యులు రెండేళ్లపాటు ఈ పదవుల్లో కొనసాగనున్నారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులతోపాటు.. అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు నాణ్యమైన విద్య బోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో వెల్లడిచారు. దీనిలో భాగంగానే విద్యాకమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు.

**తెలంగాణ విద్యా కమిషన్ లక్ష్యాలు:**

మారుతున్న/డైనమిక్ ఎడ్యుకేషనల్ ల్యాండ్‌స్కేప్‌ను పరిగణనలోకి తీసుకుని విద్యారంగంలో విధాన రూపకల్పనపై తెలంగాణ ప్రభుత్వానికి సలహా ఇవ్వడం, థింక్ ట్యాంక్‌గా పనిచేయడం. పైలట్ అధ్యయనాలు చేయడం, పాలసీ నోట్‌లను అభివృద్ధి చేయడం, సంప్రదింపులు చేయడం, మార్గదర్శకాలు, నియమాలు, సులభతరం చేయడం లాంటి అంశాలపై అధ్యయనం చేసి కమిషన్ సిఫార్సు చేయనుంది. నాణ్యమైన ఉన్నత విద్య, ఉన్నత విద్యా సంస్థలతో అప్రెంటిస్‌షిప్/ఉపాధి నైపుణ్యాలను ఏకీకృతం చేయడం, పాఠశాలల్లో నాణ్యమైన విద్య విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై దృష్టి, ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు పునాది నైపుణ్యాలు వంటి అంశాలపై పరిశీలన చేయనుంది.



# ఖమ్మంలో ఉద్రిక్తత

- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ ఘర్షణ
- హరీశ్ రావును అడ్డుకున్న కార్యకర్తలు
- పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలకు గాయాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఖమ్మంలోని బీకే నగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్, జగదీష్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు.. పర్యటించారు. ఈ క్రమంలోనే హరీష్ రావు సహా బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. నేతల కార్లపై రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో హరీష్ రావు, పువ్వాడ అజయ్,

..మిగతా 2 లో



## సాయం చేతకాక దాడులు చేస్తారా?

- మీరు ప్రజలను నిర్లక్ష్యం చేశారు?
- మేం ఆదుకోవడం తప్పా?
- కాంగ్రెస్ చేతకాని దద్దమ్మ పాలన
- మీకు సరైన సమయంలో బుద్ధి చెప్తాం

**విశాలభారతీ,స్టేట్ బ్యూరో:**

ఖమ్మంలో బీఆర్ఎస్ నేతలపై దాడి జరిగిన ఘటనలో మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మంలో కాంగ్రెస్ గుండాలు తమ నేతలపై దాడి చేశారని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలపై దాడిని ఆయన

..మిగతా 2 లో

# జాతీయ విపత్తుగా ఎక్కడా ప్రకటించడం లేదు

- ఎస్‌డీఆర్ఎఫ్‌లో ఉన్న రూ.1,345 కోట్లను వినియోగించాలి
- వరద ప్రభావంపై ప్రధాని మోదీ, అమిత్ షా రాష్ట్ర సీఎం మాట్లాడారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి





**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

విపత్కర సమయంలో తెలుగు రాష్ట్రాలకు కేంద్రం అండగా ఉంటుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో విలయం సృష్టించిన వర్షాల ధాటికి నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నివేదిక ఆధారంగా కేంద్ర బృందాలు వచ్చి సమీక్షిస్తాయని తెలిపారు. ప్రధానంగా పదకొండు జిల్లాల్లో వర్షాల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దురదృష్టవశాత్తు కొంత మంది ప్రాణాలు కూడా కోల్పోయారని కేంద్ర మంత్రి విచారం వ్యక్తంచేశారు. వర్షాలు, వరదల వల్ల ఆస్తులు కోల్పోవడం, పంట నష్టం భారీగా వాటిల్లిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే వరద ప్రభావంపై ప్రధాని మోదీ, అమిత్ షా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడారని వివరించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించినట్లు వెల్లడించారు. ఏపీ, తెలంగాణలో నెలకొన్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు కేంద్రం సమీక్ష చేస్తుందన్న ఆయన, ఇప్పటికే

..మిగతా 2 లో



# దీదీ నిద్రలేచింది

- బెంగాల్ లో హత్యాచార నిరోధక బిల్లు
- అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం
- ఈ బిల్లు చరిత్రాత్మకం
- మమతా బెనర్జీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. తీవ్ర విమర్శల నేపథ్యంలో.. అసెంబ్లీలో మంగళవారం బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది. 'అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు' పేరిట

..మిగతా 2 లో

# ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి విడుదల

- రైతులను ఆదుకోవడానికి కార్యాచరణ
- శాసన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటిని ప్రణాళికబద్ధంగా నీటిని విడుదల చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్న నీటిని పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ గోదావరి నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రాజెక్టు నుంచి ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేస్తున్నారన్నారు. అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు అత్యవసర సేవల నిమిత్తం అధికారులను సంప్రదించాలన్నారు. అధికారులు చేపడుతున్న రక్షణ చర్యలకు ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకరించాలని తెలిపారు. ప్రాజెక్టు సమీపంలోని 70 ఎకరాలను పర్యాటక ప్రాంతానికి వినియోగిస్తామన్నారు. ప్రాజెక్టు పనులు పూర్తికావడంతో త్వరలో సీఎం రేవంత్‌రెడ్డితో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్‌లు కుమార్ దీపక్, కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్,



..మిగతా 2 లో



# జలమండలి అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న మేయర్ అమర్ సింగ్

**మేడిపల్లి, విశాలభారతి:** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని కాలనీల సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంనీ దృష్టిలో పెట్టుకుని లో ప్రెషర్, సెవరెజీ ఓవర్ ఫ్లోలు,కలుషిత నీరులాంటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను గుర్తించి మరమ్మత్తులకు,కొత్త అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి.వీటితో పాటు కార్యాచరణ అమలు చేయడానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని జలమండలి ద్వారా చేపట్టాల్సిన పనుల పురోగతి మరియు తదితర అంశాల గురించి అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,ఎంపల్లి అనంత్ రెడ్డి,పిట్టల మల్లేష్,బచ్చ రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి,చంద్రారెడ్డి,బోడిగె కృష్ణ,యసారం మహేష్ కో ఆప్షన్ సభ్యులు చిలముల జగదీశ్వర్ రెడ్డి, ఇర్ఫాన్,జలమండలి సీజీఎమ్ జీఎమ్,డీజీఎమ్, మేనేజర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన కబ్జాదారు ఎమ్మెల్యే కృష్ణారావు


- బీజేపీ నేత తిరుపతి
- కూకట్ పల్లిలో తొమ్మిది చెరువు కబ్జా చేశారని ఆరోపణలు
- హస్మత్ పేటలో 28.80 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా



**విశాలభారతి,కంటోన్మెంట్:** గ్రేటర్ హైదరాబాద్ లో హైడ్రా దూకుడు పెంచడంతో అసలు నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. బోయినిపల్లిలోని బోయిని చెరువుతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యేనే కబ్జా చేశారని భారతీయ జనతాపార్టీ నేత ఎనుగుల తిరుపతి ఆరోపించారు. ఆగష్టు 27న ప్రభుత్వ అధికారులు స్థానికులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే కాగా వెంటనే స్పందించి తిరుపతి స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెల్లి ప్రజలకు మనోధైర్యం చెప్పినట్లు స్పష్టం చేశారు. ఇది ఇలా ఉంటే దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు వ్యవహారం ఉందని ఎద్దేవ చేశారు. తాజాగా బాధితులను కలిసి ఆయన మాట్లాడిన తీరు అందుకు అద్దంపడుతోందని వివరించారు. బోయినిపల్లిలో ప్రభుత్వభూములు, చెరువులను కబ్జా చేసిన నిజమైన వ్యక్తి ఆయనే అన్నారు.అందుకు సంబంధించిన కొన్ని దస్తావేజులను బయటపెట్టారు. నియోజికవర్గంలో మొత్తం తొమ్మిది చెరువులు ఉంటే వాటిని దర్జాగా కబ్జా చేశారని ఆరోపించారు. అదే పార్టీకి చెందిన స్థానికులు నేతలతో కలిసి అక్రమాలకు పాల్పడి అప్పనంగా అమ్ముకున్నారని స్పష్టంచేశారు. అందులో భాగంగా హస్మత్ పేట్లలో ఆర్కియాలాజీకి చెందిన 28.80 గుంటలు భూమిని ఎవరు కబ్జా చేశారో చెప్పాలని నిలదీశారు. అందుకోసం ఏం జిమ్మిక్కులు చేశారో ఓ సారి గుర్తు చేసుకోవాలని సూచించారు.వాస్తవాలను పక్కదారి పట్టించేలా మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. నియోజికవర్గంలో తొమ్మిది చెరువులు కబ్జా బోయిన్ పల్లిలో ప్రభుత్వ భూములను కబ్జా చేసింది ఎవరు? స్థానిక చెరువులను ఆక్రమించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్ భూమిని అమ్మింది మీరు అని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 9తొమ్మిది చెరువులు ఉండగా తాజాగా ఎన్ని చెరువు ఉన్నాయి? వారి పరిస్థితి ఎలా ఉందో ఆయన సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.హస్మత్ పెటలోని బోయిని చెరువు, నల్ల చెరువు,మైసమ్మ చెరువు,కాముడి చెరువు, సున్నం చెరువు ఇలా ఒక్కొక్క చెరువును ఎమ్మెల్యే కృష్ణారావు కబ్జా చేశారని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని 2020 లో అధికారుల దృష్టికి తీసుకువెల్లితే తన పై పోలీసుల చేత కేసులు పెట్టించారని తెలిపారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ భూముల రక్షించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తున్నట్లు వివరణ ఇచ్చారు. షాదుల్లా లో శివాలయంకు చెందిన 2500 గజాల భూమి కోసం ఎమ్మెల్యేను అడ్డుకున్న సందర్భం ఉందన్నారు. అప్పట్లో బోయినిపల్లిలో ఈ అంశం చర్చాంశంగా మారిందని గుర్తు చేశారు.ప్రభుత్వ భూముల్లో పేదలు నిర్మించుకున్నఇండ్లకు అధికారులు నోటీస్ జారీ చేసిన విషయం తెలుసుకుని వెంటనే స్పందించామని, ఇదే విషయాన్ని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెల్లామని తిరుపతి స్పష్టం చేశారు. అందులో భాగంగా ఆయన స్థానిక బస్తీవాసులను కలిసి ధైర్యం చెప్పారని వివరించారు. కానీ స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు మాత్రం తనకేం పట్టనట్లు వ్యవహరించి నేడు ఇక్కడికి వచ్చి నన్ను టార్గెట్ చేసి మాట్లాడడం తగదన్నారు. భూకబ్జాలను తప్పుదారిపట్టించేందుకే ప్రభుత్వ ఆసుపత్రి ఇక అసలు విషయాన్ని తప్పుదారి పట్టించేలా ప్రభుత్వ ఆసుపత్రిని బోయినిపల్లిలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇనాళ్ళు గుర్తుకు రాని ప్రభుత్వం ఆసుపత్రి ఇప్పుడు ఎందుకు తెరమీదుకు వచ్చిందని, అది బోయినిపల్లిలోని హస్మత్ పెటలో ఎందుకు ఏర్పాటు చేయాలని చెప్తున్నారని సూటిగా ప్రశ్నించారు.కేవలం తాను చేసిన భూకబ్జాను కప్పిపుచ్చుకోవడం కోసమే ప్రభుత్వం ఆసుపత్రిని తెరమీదకు తీసుకువచ్చారని ఆరోపించారు. సోయితప్పి మాట్లాడుతున్నావు?తాగింది దిలేదా? అని ప్రశ్నించారు.నిజమైన కబ్జాదారులు మీరుకాదా అని నిలదీశారు.ప్రభుత్వ ఆసుపత్రి ఎక్కడ ఉందో నీకు తెలియదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భూములను ఆక్రమించిన స్థానికుల ఇండ్ల నిర్మాణం చేపట్టారని వారిని నోటీస్ జారీ చేయగా ఆదుకోవల్సిన ఎమ్మెల్యే మరో విషయాన్ని ఎందుకు లేవనెచ్చారో తెలుపాలన్నారు.

**పేదలకు అండగా బీజేపీ,ఇండ్లు కూల్చితే అడ్డుకుంటాం - తిరుపతి**

పేద ప్రజలకు అండగా బీజేపీ నిలుస్తుందని హామీ ఇచ్చారు. నోటీస్ లు అందుకున్న పేదలు ఎవ్వరు బయపడొద్దని ధైర్యం చెప్పినట్లు వివరించారు. కూల్చివేతలు చేపట్టింతే మొదట తాను ఆందోళన చేస్తాని స్పష్టం చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ నేరుగా పేదల వద్దకు చేరుకుని వారికి అండగా నిలిస్తే ,స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు ఏం హామీ ఇచ్చారో ప్రజలకు గమనించాలని సూచించారు.డబ్బులు దండుకున్నది మీరు, ప్రభుత్వ భూములను అమ్ముకున్నది మీరు, చెరువులను ఆక్రమించింది మీరు కాదా అన్నారు. పేదల కోసం మేం పోరాటం చేస్తామని, మీరు వారి శ్రమను డబ్బును దండుకున్నారి ఆరోపించారు.



# వరద సాయానికి కోటి విరాళం

- అండగా నిలిచిన ప్రభుత్వ ఉద్యోగులు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ దాతృత్వాన్ని చాటారు. ఉద్యోగులు తమ ఒక్కరోజు మూలవేతనం ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధికి అందిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాల కారణంగా పెను భీభత్సం జరిగి విషాద చాయలు అలుముకున్న విషయం తెలిసిందే.. కాగా తమ వంతు సాయంగా ప్రభుత్వానికి ,ఇటు వరదబాధితులకు అండగా నిలువాలని నిర్ణయం తీసుకున్నట్లు ఉద్యోగ సంఘం నాయకులు తెలిపారు. అందులో భాగంగా సచివాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించి ఒక తీర్మానం చేశారు. సెప్టెంబర్ నెలలో మొదటి రోజు మూల వేతనంను అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. మొత్తం కోటి రూపాయలను అందజేశారు. కార్యక్రమంలో ఏ. పద్మాచారి గౌరవ ఛైర్మన్, మఠం రవీంద్ర కుమార్ రాష్ట్ర అధ్యక్షులు, సీహెచ్. హరీష్ కుమార్ రెడ్డి ప్రధాన కార్యదర్శి, ఎన్. నర్సంగ్ రావు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, జి. జాకబ్, పి. కృష్ణా రావు, కిషోర్ కుమార్ ఉపాధ్యక్షులు, సురేందర్ ఆర్గనైసింగ్ సెక్రటరీ, పి. నాగరాజు యాదవ్,బోరెదా ప్రవీణ్ కుమార్, పి. పరమేష్, జీ. మహేష్ కుమార్ ఐపీఎం,జి. పద్మ, నిర్మల, మరియు ఇతర ఉద్యోగ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఉద్రిక్తత

**మొదటిపేజీ తరువాయి**

సబితా ఇంద్రారెడ్డి, నామా నాగేశ్వరరావు వాహనాలు ధ్వంసమయ్యాయి. వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంచుతున్న సమయంలో ఈ ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. మంచికంటి నగర్‌లో వరద బాధితులకు బీఆర్ఎస్ నేతలు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తుండగా.. కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవటంతో.. ఘర్షణ జరిగింది. అయితే.. ఈ దాడిలో పలువురు బీఆర్ఎస్ నేతలకు గాయాలయ్యాయి. బీఆర్ఎస్ కార్యకర్త సంతోష్ రెడ్డి కాలికి తీవ్ర గాయమవగా.. అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలించారు. చాలాసేపు ఘర్షణ జరిగిన తర్వాత పోలీసులు కల్పించుకుని.. ఆందోళనకారలను నిలువరించటంతో.. పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం.. మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. ప్రభుత్వం తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో భారీ నష్టం జరిగిందని తెలిపారు. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందన్నారు. వరదల నుంచి ప్రజలను అప్రమత్తం చేయటంతో రేవంత్ రెడ్డి సర్కార్.. పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం యంత్రాంగం సకాలంలో స్పందించలేదన్నారు. ప్రభుత్వం సకాలంలో స్పందించకపోవడం వల్ల, ప్రజలను అలర్ట్ చేయకపోవడం వల్లే ప్రాణ, ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరిగిందన్నారు. పార్టీ తరపున వరద బాధితులకు సహాయం అందించేందుకే తాము వచ్చామని వచ్చామని.. ఈ క్రమంలో తమపై దాడి చేపించటం దారుణమని హరీష్ రావు మండిపడ్డారు. ఇదేనా ప్రజా పాలన అంటూ ప్రశ్నించారు. బాధితులు సాయం అడిగితే లాఠీఛార్జ్ చేపిస్తారని.. ఇప్పుడు వరద బాధితులకు సాయం చేసి వారికి అండగా నిలబడేందుకు వస్తే దాడులు చేస్తారంటూ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఖమ్మం ప్రజలను ఆదుకోవాలని.. ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని ముందుకు వచ్చామని హరీష్ రావు తెలిపారు. వార్డుల్లో ప్రజలను కలుస్తుంటే పరిస్థితి హృదయ విదారకంగా ఉందన్నారు. కన్నీళ్లు పెట్టుకుంటున్నారని.. పసి పిల్లలకు పాలు దొరకక బాధపడుతున్నారని చెప్పుకొచ్చారు. తాగడానికి మంచినీళ్లు కూడా లేవని.. నిత్యావసరాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని హరీశ్ రావు దుయ్యబెట్టారు.



# సాయం చేతకాక దాడులు చేస్తారా?

**మొదటిపేజీ తరువాయి**

ఖండించారు. మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సాయం చేయటం చేతగాక.. సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈ దాడికి తెగబడ్డారని కేటీఆర్ అన్నారు. మీరు ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటమే తప్పా? ప్రజలకు సేవ చేయటం చేత కాదు.. సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయటమా? సిగ్గు చేటు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఇలాంటి ఎన్ని దాడులు చేసిన సరే.. ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరు. కాంగ్రెస్ చేతగాని, దద్దమ్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారు. మీకు సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయం'' అని కేటీఆర్ అన్నారు.

**హరీశ్ రావుపై దాడి**

ఖమ్మం పర్యటనకు వెళ్లిన హరీష్ రావు వాహనాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవడం ఘర్షణకు దారి తీసింది. మాజీ మంత్రులు సబిత, పువ్వాడ వాహనాలపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ల దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీనిపై హరీశ్ రావు మాట్లాడుతూ.. వరద బాధితులకు తగిన సాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఖమ్మంకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని హరీశ్ రావు కోరారు. తద్వారా ప్రధానిని నిలదీద్దామని హరీష్‌రావు పిలుపు ఇచ్చారు. రాష్ట్ర, కేంద్ర నిర్లక్ష్యానికి మహబూబాబాద్, ఖమ్మం ప్రజలు బలైపోయారని.. సాగర్ కెనాల్ కొట్టుకుపోవడం వల్ల వేల ఎకరాల్లో పంట నష్టం ఏర్పడిందని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి విడుదల

**మొదటిపేజీ తరువాయి**

అదనపు కలెక్టర్ మోతిలాల్, డీసీపీ భాస్కర్, మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు రాములు, హరికృష్ణ, ఏసీపీ ప్రకాష్, తహసీల్దార్ శ్రీనివాస్‌దేశ్‌పాండే, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ సుధాకర్‌రెడ్డి, ఇంజనీర్లు పాల్గొన్నారు. అన్నారం బ్యాక్ వాటర్‌తో పంటలు నీట మునిగి నష్టపోతున్న రైతు లను ఆదుకునేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేసిందని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంక టస్వామి అన్నారు. సుందరసాల సమీపంలోని అన్నారం బ్యారేజీ బ్యాక్ వాటర్‌తో మునిగిన పంటలను మంగళవారం పరిశీలించారు. సుందరసాల, వెంకంపేట గ్రామాల్లో పర్యటించి నీట మునిగిన పంటలను పరిశీలించి అధికారులు, రైతులతో మాట్లాడారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. పంటలు నీట మునగకుండా కరకట్టల నిర్మా ణానికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంట్రాక్టర్లకు దోచి పెట్టేందుకు కమీషన్‌లు దండుకునేందుకు మాజీ సీఎం కేసీఆర్ మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మించి మంచిర్యాల, చెన్నూరు, మంథని, భూపాలపల్లి నియోజక వర్గాల్లో వేల ఎకరాల్లో పంటలు నీటిలో మునిగిపోవడానికి కారణమయ్యారని పేర్కొన్నారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజరెడ్డి, తహసీల్దార్ మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. చెన్నూరు పట్టణంలో ఎమ్మెల్యే పలు కాలనీల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజలను సమస్యలు తెలుసుకున్నారు.

# జాతీయ విపత్తు ఎక్కడా ప్రకటించడం లేదు

**మొదటిపేజీ తరువాయి**

దెబ్బతిన్న జాతీయ రహదారులను మరమ్మత్తు చేయాలని ప్రధాని కార్యాలయం ఆదేశించిందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యం జరిగినప్పుడు ఎవ్వరిపైన విమర్శలు చేయకుండా అందరూ సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కేంద్రమంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముంపు ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు పర్యటించి ఆహారం, తాగునీరు అందిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ రూ.1345 కోట్లు ఉందని, ప్రెజెంట్ ఆ ఫండ్ను ఉపయోగించి వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. అది అయిపోతే, తాత్కాలికంగా కేంద్రం నుంచి నిధులు విడుదల చేస్తామన్నారు. మృతుల కుటుంబాలకు రూ.3 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇస్తుందన్న ఆయన, రాష్ట్ర సర్కార్ రూ.5 లక్షలు ప్రకటించటం పట్ల సందేహం వెలిబుచ్చారు. కేంద్రం ఇచ్చే ఫండ్ను కలుపుకుని ముఖ్యమంత్రి రూ.5 లక్షలు ప్రకటించారేమో మరి తెలియదని వ్యాఖ్యానించారు. అంటువ్యాధులు ప్రబలకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే ప్రధాన మంత్రి పర్యటిస్తారని, జాతీయ విపత్తు ఎక్కడా ప్రకటించడం లేదన్నారు. నిధులు ఇచ్చి సహాయ, సహకారాలు అందిస్తున్నప్పుడు జాతీయ విపత్తుగా ప్రకటించడం ఎందుకని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరం జరిగేలా కేంద్రం నిర్ణయిం తీసుకుందని కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈమేరకు సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వేడుకలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా రాబోతున్నట్లు వివరించారు. మజ్లిస్కు భయపడి గత ప్రభుత్వాలు హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించలేకపోయాయని, బీజేపీ అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న ప్రతి గ్రామ పంచాయతీపైన జాతీయ జెండా ఎగురవేస్తామని కేంద్రమంత్రి ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ప్రెస్మీట్ అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వరద సాయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. అధికారులు వరద ముంపు గ్రామాల్లోకి వెళ్లి లెక్కలే తీయనప్పుడు ఏ ప్రాతిపదికన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5వేల కోట్ల సాయం అడుగుతున్నారని ప్రశ్నించారు.

# కాల్పులతో దద్దరిల్లిన బస్తర్

**మొదటిపేజీ తరువాయి**

మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 29న నారాయణపుర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలుమావోయిస్టు దళాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. తాజా ఘటనతో కలిపి ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన ఎదురుకాల్పుల ఘటనల్లో 154 మంది మావోయిస్టులు మరణించారని పోలీసులు వెల్లడించారు.

# రాహుల్, ఖర్గేతో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ భేటీ

**మొదటిపేజీ తరువాయి**

గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తాను వీరిని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నానని, ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని చెప్పారు. రానున్న జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయడంపై తాము చర్చిస్తామని తెలిపారు. తాము పూర్తి బలంతో జార్ఖండ్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నామని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఇక హేమంత్ సోరెన్‌తో పాటు ఆయన భార్య కల్పనా సోరెన్ కూడా కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీలో పాలుపంచుకున్నారు. కాగా, అంతకు ముందు జార్ఖండ్ సీఎం సోరెన్ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో సూఫీ సన్యాసి ఖ్వాజా గరీబ్ నవాజ్‌ను సందర్శించారు. రాష్ట్రం, దేశం సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కాగా జేఎంఎం సీనియర్ నేత, జార్ఖండ్ మాజీ సీఎం చంపై సోరెన్ ఇటీవల పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరడం హేమంత్ సోరెన్‌తో పాటు పాలక జేఎంఎంకు గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

# దీదీ నిద్రలేచింది

**మొదటిపేజీ తరువాయి**

దానిని తీసుకువచ్చింది. ఇందుకోసం ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తోంది. చర్చ అనంతరం దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో మాట్లాడారు. ఈ బిల్లు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. 'సీబీఐ నుంచి న్యాయం కోరుతున్నాం. దోషులకు మరణశిక్ష విధించాలని కోరుతున్నాం. ఈ రోజు మేం ప్రవేశపెట్టిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్రచట్టంలోని లోపాలను సరిద్దిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ, బాధితులకు న్యాయం లభించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈ బిల్లు పాస్ అయితే.. ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం. అత్యాచారం వంటి దారుణాలు మానవాళికి శాపాలు. ఇలాంటి ఘోరాలు జరగకుండా సామాజిక సంస్కరణలు రావాలి. యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అసాధారణ స్థాయిలో నేరాలు జరుగుతున్నాయి. ఉన్నావ్, హత్రస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. కానీ బెంగాల్‌లో మహిళలకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది. మీవలే నేనూ ప్రధాని, హోంమంత్రిపై నినాదాలు చేస్తే ఎలా ఉంటుంది..? మహిళ రక్షణ కోసం సమర్థవంతమైన చట్టాలు తీసుకురాలేని ముఖ్యమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయండి'' అని పేర్కొన్నారు.

# కేసీఆర్ కు మానవత్వం ఉందా?

**మొదటిపేజీ తరువాయి**

విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి.
చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపునకు ప్రాధాన్యమిస్తామన్న రేవంత్, పువ్వాడ ఆక్రమణలు తొలగించాలని హరీశ్రావు డిమాండ్ చేయగలరా అని ప్రశ్నించారు. వరదల నష్టంపై కేంద్రానికి నివేదించడానికి నివేదిక తయారు చేయాలని అధికారుల ఆదేశించినట్లు సీఎం వివరించారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి రూ.2,000 కోట్లు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసిన సీఎం, ప్రధాని స్వయంగా రాష్ట్ర పర్యటనకు రావాలని పిలుపునిచ్చారు.
అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షం తగ్గినందున బురద తొలగించే పనులు అధికారులు ప్రారంభించాలన్నారు. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తే ఇళ్లలోని బురద తొలగించవచ్చని తెలిపారు. మరోవైపు విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.






# ఓయూలో ప్రొఫెసర్ కోదండరాంకి ఘన సత్కారం

- ఉద్యమనేత కోదండరాంకి మంత్రివర్గంలో వెంటనే చోటు కల్పించాలి
- ఓకే విశ్వవిద్యాలయంలో రెండు రకాల టీచర్స్ బాధాకరం

**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 విశ్వవిద్యాలయాలలో బోధిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల ఆధ్వర్యంలో మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించబడిన ప్రొఫెసర్ కోదండరాంకి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఈ. ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభకు ప్రొ. హర గోపాల్, సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ చైర్మన్ ప్రొ.హర గోపాల్ ,ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి ,యం ఎల్ సి అలుగుబెల్లి నర్సిరెడ్డి ,మాజీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. తుమ్మల పాపిరెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుల్తానా ,ఓయు కంట్రోలర్ ప్రొ. రాములు, డాక్టర్ రామయ్య భీమనేని, డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేష్, సాదు రాజేష్, దత్త హరి, సురేష్ నాయక్ లు కార్యక్రమంలో ప్రసంగించారు.
ఈ సందర్భంగా ప్రొ. హర గోపాల్ మాట్లాడుతూ. విద్యా సంస్థలలో ప్రధానంగా విశ్వవిద్యాలయాల్లో రెండు రకాల టీచర్లు ఉండటం సరికాదని అన్నారు. కాంట్రాక్టు వ్యవస్థ అనేది శ్రమదోపిడి తో కూడుకొని ఉన్నదని వెంటనే కాంట్రాక్ట్ వ్యవస్థను లేకుండా అందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రొఫెసర్ కోదండరాం కు సన్మానం చేయటమంటే విలువలకు సన్మానం చేసినట్లే అని అంతే కాకుండా తెలంగాణ సమాజానికి మొత్తం సన్మానం చేసినట్లే అవుతుందని వారు కోదండరాంని కొని యాడారు. విశ్వవిద్యాలయాలు నిరంతరం కొత్త ఆవిష్కరణలకు నిలయలగా రూపుదిద్దుకోవాలంటే చాలీచాలని జీతాలతో అధ్యాపకులు ఇబ్బంది పడుతూ ఉండకూడదని హితవు పలికారు. వెంటనే ఉద్యోగ భద్రతతో కూడిన యు జి సి పే స్కేల్ ని కాంట్రాక్ట్ అధ్యాపకులకు అమలు చేయాలని తద్వారా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పటిష్టం చేయాలని వారు తెలిపారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.ఆర్.ప్రొ. లింబాద్రి మాట్లాడుతూ. తెలంగాణ రావడానికి కారకులైన నిజమైన ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గతంలో ప్రొఫెసర్ కోదండరం కొద్ది మంది అధ్యాపకులతో ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో హోలీ ఆడితేనే నిర్బంధించారని ఆ నిర్బంధాన్ని కూడా ఉద్యమంగా కోదండరాం మలిచి తీరు కొట్లాడిన తీరును గుర్తు చేశారు. అనేక గ్రామాలు పట్టణాలు తిరిగి తెలంగాణ ప్రజలకు తెలంగాణ ఆవశ్యకతను వివరించారని వారు తెలిపారు. ప్రొఫెసర్ కోదండరామ్ ని కచ్చితంగా విద్యాశాఖ మంత్రి గా నియమించాలని వారు డిమాండ్ చేశారు. యంఎల్ సి ఆలుగుబల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో కాంట్రాక్ట్ అధ్యాపకుల గురించి పలుమార్లు గట్టిగా ప్రభుత్వాన్ని నిలదీశానని గుర్తు చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్సీల కోటాలో కోదండరామ్ కి విద్యాశాఖ మంత్రిగా మంత్రిమండల్ లో చోటు ఇవ్వాలని కోరారు. తద్వారా విద్యా వ్యవస్థ గాడిలో పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తార్లపల్లి వెంకటేశం, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ ఐనప ఉపేందర్ డాక్టర్ దత్తాహరి, డాక్టర్ సాధు రాజేష్, డాక్టర్ శ్రీధర్ లోద్, డాక్టర్ సుల్తానా, డాక్టర్ రేష్మారెడ్డి, డాక్టర్ సరిత డాక్టర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొని కోదండరామ్ ని ఘనంగా సన్మానించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది

**పాలకీడు, విశాలభారతి:** వరదల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు పేరుమల్ల సతీష్ మండిపడ్డారు. పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలంతా భారీ వరదలతో ఇండ్లను కోల్పోయి నిరాశ్రయులు అయినారు. కనీసం ప్రభుత్వం వాళ్లకు వాటర్ గానీ, ఆహారంగాని గానీ అందించలేదు. తాత్కాలిక నివాసాలు గానీ ఏర్పాటు చేయలేకపోవడం చాలా సిగ్గుచేటు. అందరి మంత్రులు తిరగడానికి హెలికాప్టర్లు దొరుకుతున్నాయి గానీ, మున్నేరు వాగు వరదల్లో చిక్కుకొని 9 మంది వాళ్ళ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉంటే వాళ్లని బయటికి తీసుకురావడానికి 10 గంటల సమయం పట్టింది. ఒక్క హెలికాప్టర్ కూడా పంపించకపోవడం చాలా బాధాకరం. వరదల్లో చిక్కుకున్న ప్రజలను కాపాడడానికి ఒక హెలికాప్టర్లు గాని, వరద సహాయక బృందాలను గాని పంపించాలని కాంగ్రెస్ పార్టీకి తెలియలేదు. ఈ ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలకు ఇటువంటి సహాయక చర్యలు చేయాలో కూడా తెలియడం లేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అని విమర్శించారు. కార్యక్రమాల్లో లక్ష్మీనారాయణ, గోవర్ధన్ రెడ్డి, వీరబాబు, కరుణాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడాకారులు ఎప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉండాలి

**వనపర్తి, విశాల భారతి::** ఇంటర్నేషనల్ ఫిఫా వరల్డ్ క్వాలిఫైడ్ ఫుడ్ బాల్ మ్యాచ్ గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న నేపథ్యంలో అట్టి మ్యాచ్ తిలకించేందుకు వెళ్తున్న క్రీడాకారులకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తిలకించేందుకు వెళ్తున్న క్రీడాకారుల వాహనాలను జెండా ఊపి సాగనంపారు. క్రీడాకారులు ఎప్పుడు స్ఫూర్తిదాయకంగా ఉండాలని క్రీడాకారులకు సూచించారు. జిల్లా ఫుడ్ బాల్ అసోసియేషన్ స్కూల్ గేమ్స్ తరపున ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సత్య శీలా రెడ్డి, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

- డీజేల ఏర్పాటుకు అనుమతులులేవు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

**ఆలేరు, విశాలభారతి:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు సాంప్రదాయంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ రమేష్, సిఐ కొండల్ రావులు తెలిపారు. పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్సై రజినికర్ అధ్యక్షతన వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్సవ కమిటీ నిర్వహకులు వినాయకుని వివరాలను తెలపాలని, పరిసర ప్రాంతాలవారికి ఇబ్బందులు కలగకుండా మంటపాల ఏర్పాటు నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. డీజే అనుమతులు లేవని, 11 రోజులలోగా వినాయకుని నిమజ్జనం చేయాలని, మండపాల వద్ద నిర్వాహకులు తగు సూచనలు పాటించాలని కోరారు. రాత్రి 11 గంటలలోగా వినాయకుని నిమజ్జనం జరాలని చెప్పారు. మండప ఏర్పాటు విషయం లో అఖండ దీపం విషయంలో జాగ్రత్తలు వహించాలని చెప్పారు. వినాయకుని ఏర్పాటు విషయాన్ని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి అనుమతి పొందాలని ఆయన తెలిపారు. నిబంధనల అతిక్రమించిన అశాంతి వాతావరణం ఆనెలకొల్పే ప్రయత్నం చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, కమిషనర్ లక్ష్మి, నాయకులు వల్లపు ఉప్పలయ్య, టీంకు, కంతుల శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు 41 గేట్లు ఎత్తివేత

**బాల్కొండ, విశాల భారతి:** ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. సోమవారం రోజున 2,51,250 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి చేరింది.కానీ మంగళవారం ప్రాజెక్టులోకి 2,45,640 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుంది. దాదాపు 6 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో తగ్గింది.ప్రస్తుతం ప్రాజెక్టు అధికారులు 41 గేట్లు ఎత్తి 2,15,000 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు.మంగళవారం 41 గేట్లు ఎత్తి 3,14,928 క్యూసెక్కుల వరద నీరును దిగువ గోదావరిలోకి వదిలారు. ప్రస్తుతం ఎస్సారెస్పీలోకి 2,45,640 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతుంది. అవుట్ ఫ్లో 41 గేట్లు నుండి 2,15,000 క్యూసెక్కులు, కాకతీయ కెనాల్ నుండి 4000, ఎస్కేప్ గేట్ ద్వారా 4000, ఎవపరేషన్ గేట్ ద్వారా 622 క్యూసెక్కులు, మిషన్ భగీరథ 231, ఐఎఫ్ఎఫ్సి నుండి 17000,మొత్తం 2,40,853 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091.00 ఫీట్లు (80.5 టీఎంసీలు) కాగా మంగళవారం రాత్రి వరకు 1088.0 ఫీట్లు(69.88 టీఎంసీలకు) చేరుకున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

- డిప్యుటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి



**శాలిగౌరారం, విశాలభారతి:** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఎదుగాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ కె.వేణుగోపాల్ రెడ్డి అన్నారు.శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అందజేసే పౌష్టికాహారాన్ని వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గర్భిణీలు ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ పౌష్టికాహారం తీసుకున్నపుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్య వంతంగా పుడతారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లోనే కాన్పు కావాలని అన్నారు. లయన్స్ క్లబ్ వారు సేవా కార్యక్రమాలు చేయడం అభినందయమన్నారు.ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు పరిసరాల,వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారి సూర్య శిల్ప,పిహెచ్ఎన్ రాములమ్మ, సూపర్ వైజర్ మరియా,చార్టర్ ప్రసిడెంట్ బి. శ్రీనివాసులు, క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, పౌష్టికాహర దాత చామల మహేందర్ రెడ్డి, అరుణ, క్లబ్ సభ్యులు దునక వెంకన్న,గుండ్ల రామ్మూర్తి, మురారిశెట్టి కరుణాకర్,వావిలాల రామలింగయ్య శర్మ, మద్ది వెంకటరెడ్డి, గండూరి విజయ లక్ష్మి, ఎఎన్ఎంలు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాలన పై దక్షిత లేని రేవంత్ సర్కార్

- విపత్తులు వచ్చే కంటే ముందు చూపు ఉండాలి



**వనపర్తి, విశాల భారతి::** పాలనపై దక్షిత లేకపోవడం వల్లే తీరని నష్టం వాటిలిందని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోతున్న బాధ్యతయుతంగా వ్యవహరించాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెళ్లికి చావుకు ఒకే వేదిక అన్నట్టుగా వివరించడం తీరు ఆయన తప్పుపట్టారు. విపత్తు వచ్చే కంటే ముందే సాంకేతిక పరిజ్ఞానం అవలంబించి అధికారులను సమన్వయం చేసి స్వల్ప నష్టం జరిగేలా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కానీ రైతుల పట్ల ప్రజల పట్ల మానవీయత లేకుండా వ్యవహరించడం దౌర్భాగ్యం అన్నారు. లక్షల క్యూసెట్లు సముద్రంలో కలిసిపోతుందని నిలువ కోసం ఎంతగానో శ్రమించి ప్రాజెక్టులను నిర్మించమన్నారు. ప్రజల అభిప్రాయాలను స్వీకరించి నమ్మిన ప్రజల కోసం చెప్పిందే చేసే వాళ్ళు భవిష్యత్తు నిర్మాణానికి పునాదులు వేస్తారని గారడి మాటలుతో అధలం ఎక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ వల్ల ప్రజలకు తీరా అన్యాయం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ సహాయంలో విపత్తి రావడం వల్ల ఆ సమయంలో 25 డిమాండ్ చేసిన నువ్వు ఇప్పుడు నష్టపోతున్న బాధితులకు ఐదు లక్షలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వివరించి ప్రజలనుకు ప్రాణనష్ట మాస్ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయన హితువు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, గ్రంథాలయ చైర్మన్ లక్ష్మయ్య, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరంజ్యోతి, అశోక్, తదితరులు పాల్గొన్నారు





## నవ లిమిటెడ్ సేవలు ఎనలేనివి

**కొత్తగూడెం, విశాలభారతి:** నవ లిమిటెడ్, పాల్వంచ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి కార్యక్రమాలలో భాగంగా మంగళ వారం ఏర్పాటు చేసిన జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీచర్ ట్రైనింగ్ సెంటర్ పాత కొత్తగూడెంనకు ఆధునాతనమైన ఫర్నీచర్, పరికరాల అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా నవలిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ మరియు యూనిట్ హెడ్ (తెలంగాణ ఆపరేషన్స్) లింగం వెంకట శరత్ బాబు, ముఖ్య అతిధిగా యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ జితేష్ వి.పాటిల్ ఐ.ఏ.ఎస్, ముఖ్య అతిధిగా జిల్లా విద్యా శాఖ అధికారి వేంకటేశ్వరాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానికి సంభందించిన ధృవీకరణ పత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా విద్యాశాఖాధికారికి అందజేసారు. అలాగే పాల్వంచ మండల పరిధిలోని 12పాఠశాలలకు 100 టీచర్స్ టేబుల్స్ యొక్క ధృవీకరణ పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వేంకటేశ్వరాచారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా అభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ ఎమ్. రత్నకిషోర్, చీఫ్ లైజన్ ఆఫీసర్ వి. ఖాదరేంద్రబాబు, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎ. నాగ రాజశేఖర్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ ఎస్, మాధవరావు, జిల్లా సైన్స్ అధికారి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- సూపరింటెండెంట్ డాక్టర్



**బెల్లంపల్లి, విశాల భారతి** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటించి రోగాల బారిన పడకుండా ఉండాలని బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రవి అన్నారు. ఆయన మాట్లాడుతూ, ఇంటి చుట్టూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కలుషితమైన నీరు తాగకుండా, కాచి చల్లార్చిన మంచినీటిని ఉపయోగించాలన్నారు. వాంతులు, విరేచనాలు అవుతుంటే సమీప ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. సూపరింటెండెంట్ డాక్టర్ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటించి రోగాల బారిన పడకుండా ఉండాలని బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రవి తెలిపారు. ఇంటి చుట్టూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కలుషితమైన నీరు తాగకుండా, కాచి చల్లార్చిన మంచినీటిని ఉపయోగించాలన్నారు. వాంతులు, విరేచనాలు అవుతుంటే సమీప ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.



## చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

- బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి
- మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి

**నడిగూడెం, విశాలభారతి:** గడచిన పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిధులు కేటాయించి కనీసం కాలవలు లిఫ్టులు మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యం చేశాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి తీవ్రంగా విమర్శించారు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎడతెరప లేకుండా కురిసిన వర్షాలకు వరద తాకిడికి పాలేరు వాగు పొంగి సాగర్ ఎడమ కాలవైపు రివర్స్ వాటర్ రావడం వల్ల రామచంద్రపురం రంగుల బ్రిడ్జి వద్ద భారీ గండి పడిందన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామచంద్రపురం గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన మాజీ మంత్రులు హరీష్ రావు జగదీష్ రెడ్డి సబిత ఇంద్రారెడ్డి బొల్లం మల్లయ్య యాదవు కాంగ్రెస్ ప్రభుత్వం పైన చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అధికారులు ఉన్నప్పుడు నీటిపారుదల శాఖకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా పనులు చేయకుండా నిర్లక్ష్యం చేసిన వారు 8 నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పైన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పైన ఉత్తం పద్మావతి పైన విమర్శలు చేస్తే సహించేది లేదని అన్ని శాఖలకు నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ నీతిగా నిజాయితీగా రాజకీయాలు చేస్తున్న నాయకుల పైన ప్రభుత్వం పైన తప్పుడు ఆరోపణలు చేస్తే తగ్గిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీను మండల కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల నాగరాజు,పాతకోట్ల నాగేశ్వరరావు గుంజ అంజి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆదిమల్ల సురేష్ నాయకుల పల్లపు శ్రీను శ్రీరాముల శ్రీను సోమయ్య రవి శ్రీకాంత్ ఆగస్టు శ్రీరామ్ సతీష్ గోపి రామ్ నాయక్ తదితరులు ఉన్నారు.



## మైసిగండి మైసమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

- రూ. 15.40 లక్షలు ఆదాయం

**ఆమనగల్లు, విశాల భారతి** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం ఆలయం ఆవరణలో నిర్వహించినట్లు ఆలయ ఈవో స్నేహలత చెప్పారు. దేవాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన లెక్కింపు కార్యక్రమంలో భక్తులు 80 రోజులుగా హుండీలో వేసిన ఆదాయం 15,40,206 రూపాయలు వచ్చినట్లు ఆమె వివరించారు. దీంతో ఆలయానికి అదనపు ఆదాయం వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ సిరోలి, ప్రధాన అర్చకులు యాదగిరి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గండిపడిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న బిఆర్ఎస్ బృందం

- పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం డిమాండ్

**నడిగూడెం, విశాలభారతి:** భారీ వర్షాలకు కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని కాగిత రామచంద్రపురం వద్ద సాగర్ ప్రధాన కాలువకు పడ్డ గండిని,పంట నష్టపోయిన రైతులను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గుంతకల్లు జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, కోదాడ పార్టీ ఇంచార్జి బొల్లం మల్లయ్య యాదవ్, పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డిలు మాట్లాడుతూ ఆపత్కాలంలో రాజకీయాలు చేయాల్సిన అవసరం మా పార్టీకి లేదన్నారు. ప్రజలకు ధైర్యం చెప్పవలసిన ముఖ్యమంత్రి కేసీఆర్ పై, విమర్శలు చేయటం తగదన్నారు కాల్వ కట్ట దెబ్బ తినడానికి ప్రధానమైన కారణం ప్రభుత్వమే అన్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించిన మంత్రులు ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకుపోయేందుకు కాలువ కట్ట మీద పోలీసులను పెట్టి తూములు మూసివేసి గాట్లకు వెల్డింగ్ చేసి నీళ్లు పోకుండా చేశారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి ఉత్సవాలపై పోలీస్ స్టేషన్‌లో సమావేశం

**మునుగోడు, విశాల భారతి** మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో వినాయక చవితి ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చండూర్ సీఐ వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా గణేష్ మండపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ సౌకర్యం కోసం డి డి కట్టాలని, మండపాల వద్ద రాత్రి పూట ఇద్దరు వ్యక్తులు ఉండే విధంగా చూడాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి డీజేలు వాడవద్దని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్సై చందా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బొడ్డు నాగరాజు గౌడ్, భీమనపల్లి సైదులు, మందుల బీరప్ప, ఎండి జానీ ,మండప నిర్వాహకులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సిపిఐ నేత ధనుంజయ నాయుడు డిమాండ్



**పాలకీడు, విశాలభారతి:** మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన పాలక వీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గత 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాపితంగా 54,200 మంది మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని గత పాలకులు కార్మికులను పట్టించుకోలేదని కట్టు బాలుసల్లాగా వెట్టి చాకిరి చేయిస్తూ అనేక ఆందోళనలు పోరాటాలు చేసినా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఆయన వెంట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉన్నారు.

## కూకట్ పల్లిలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి పర్యటన



**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గంలో జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి, జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో ముంపునకు గురైన సఫ్దర్నగర్, రాజీవ్గాంధీనగర్ కాలనీలలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భవిష్యత్తులో ముంపు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కాముని చెరువు నుంచి మైసమ్మ చెరువుకు మధ్య ఉన్న సర్ప్లస్ నాలాను ఎస్ఎన్డీపీ ఫేజ్ 2 కింద అభివృద్ధి చేయాలని, భవిష్యత్తులో ముంపు ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహన్కు సూచించారు. అనంతరం ఐడీఎల్ చెరువు కట్ట పై వినాయక నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ అమ్రపాలి పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవలని, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగ ముంపునకు గురైన కాలనీ వసులకు సురక్షిత తాగునీటిని సరఫరా చేయాలని, దోమల నివారణకు ఎంటమాలజి ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించాలని, యంటి లార్వ ఆపరేషన్ పనులను చేపట్టాలని కమిషనర్ అమ్రపాలి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చెన్నారెడ్డి, డీసీ రమేష్, ఈఈ శ్రీనివాస్, డీఈ ఆనంద్, ఏఈ రంజిత్, కార్పొరేటర్ సబీహ బేగంలు పాల్గొన్నారు.



# డ్రైనేజీ వ్యవస్థతో ఇబ్బందులు

- పట్టించుకోని మున్సిపల్ పాలకులు

**తొర్రూరు, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని స్థానిక 15 వార్డులోని స్థానిక బొడ్రాయి సందున సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.గతంలోఈ సైడ్ కాలువను మున్సిపల్ శాఖ అధికారులు ఒక కాంట్రాక్టు ద్వారా కట్టించడం జరిగింది.15వవార్డుకు చెందిన పలువురు స్థానిక ప్రజలు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ కాలువ నిర్మాణంలో నాణ్యతను పాటించకుండా ఆ కాంట్రాక్టర్ కాలువను ఎన్నో లక్షలు వెచ్చించి డ్రైనేజీని సంవత్సరం క్రితం నిర్మించగా ఇట్టి డ్రైనేజీ పూర్తిగా కూలిపోవడంతో ఆ కాలనీలో ఉన్నటువంటి ప్రజలు ఉపయోగించిన మురికి నీరు బయటకు పోకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నామని ఆరోపిస్తున్నారు. అసలే సీజనల్ కాలం ఈ కాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నది కాబట్టి మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెనుక కూలిపోయినటువంటి కాలువను నిర్మించి కాలనీవాసులు ఉపయోగించిన మురికినీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని తెలుపుతూ అదేవిధంగా సరైన సిసి రోడ్డు లేకపోవడంతో స్కూల్ కి వెళ్లే పిల్లలకు వృద్ధులకు ఆ కాలనీ వెంట వెళ్లే బాటసారిలకు మరియు ద్విచక్ర వాహనదారులకు మరియు రైతుల సంబంధించిన ట్రాక్టర్లు ఆ దారి వెంట వెళ్లడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నామని కాల్వ పై రాకపోకల కోసం షాబాద్ బండలను ఏర్పాటు చేసి రాకపోగాలను కొనసాగిస్తున్నామని ఇట్టి విషయంపై మున్సిపల్ శాఖ అధికారులకు మరియు పాలకవర్గానికి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అధికారులు పాలకవర్గం స్పందించకపోవడం సిగ్గుచేటని తెలిపారు. ఇప్పటికైన సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కూలిపోయిన డ్రైనేజీని మరియు సిసి రోడ్డును తక్షణమే నిర్మించాలని పలువురు స్థానిక ప్రజలు అధికారులను కోరుచున్నారు.



# ముంచేత్తిన వరదలు.. రాకపోకలు బంద్

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. పేరూరు వద్ద గోదావరి నది నీరు భారీగా పెరగడంతో 163 వ జాతీయ రహదారి టేకులగూడెం వద్ద రోడ్డు పైకి నీరు రావడంతో చత్తీస్గడ్ మరియు తెలంగాణకు మధ్య రవాణా రాక పోకలు స్తంభించాయి. అదేవిధంగా వాజేడు మండల కేంద్ర పరిధిలోని పేరూరు వద్ద మర్రివాగు బ్రిడ్జి పై నీరు ప్రవహించడంతో చంద్రుపట్ల, గంగారం, టేకులగూడెం కృష్ణాపురం, కడేకల్ గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు బంద్ అయ్యాయి. గోదావరి వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించటంతో మత్స్యకారులకు, పశువుల కాపరులకు వాగులను దాటేందుకు ప్రయత్నించకూడదని పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ హెచ్చరిక జారి చేశారు.

# ఇంటర్ లో అడ్మిషన్లను పొందండి

- జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ



**పినపాక, విశాలభారతి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్య అందిస్తున్నామని పినపాక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలియజేశారు. మంగళవారం పినపాక జూనియర్ కళాశాలలో ఆయన మాట్లాడుతూ పినపాక జూనియర్ కళాశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం సైతం అందుబాటులో ఉందని ఆయన అన్నారు. పూర్తిస్థాయిలో అధ్యాపకులు సైతం అందుబాటులో ఉండి మెరుగైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు హాస్టల్ తో పాటు ఉచిత పుస్తకాలు సైతం అందిస్తున్నట్లు తెలిపారు. కావున పినపాక, కరకగూడెం మండల ప్రజల విద్యార్థులు పినపాక జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందాలని కోరారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సాధారణ ప్రసవాలు

- ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందిస్తున్నాం
- వైద్యురాలు దుర్గాభవాని

**పినపాక, విశాలభారతి:** ప్రభుత్వ ఆసుపత్రులో పేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందుతుంది, దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గా భవాని తెలిపారు. మంగళవారం మారేడుగూడెం గ్రామానికి చెందిన చెర్ప భవాని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆడ శిశువుకు జన్మనిచింది అని ఆమె తెలిపారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులో నాణ్యమైన వైద్యం, వసతులు ఉన్నాయని, అన్నీ రకాల వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆశాకార్యకర్తలు, ఏ.ఎన్.ఏంలు గ్రామాల వారీగా చెకప్ నుంచి డెలివరీ అయ్యే వరకూ అమ్మఒడి వాహనంలో దవాఖానకు తీసుకెళ్ళి చూయించి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ స్టాఫ్ నర్స్ సరిత పాల్గొన్నారు.

# పూర్ణాతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

**పాలకుర్తి, విశాలభారతి:** మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మంగళవారం పూర్ణాహుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి గవ్యాంతపూజలు విశేషాలంకరణ, శ్రీ సూక్త పూజా విధానము, లలితా సహస్రనామ చండీ హవనము, బిల్వార్చన, కుంకుమార్చన, తులసి అర్చన, పరివారదేవత హవనములు, పూర్ణాహుతి, మహా అన్నపూజ, నీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు, సూపర్డెంట్ వెంకటయ్య, అర్చకులు, డీవీఆర్ శర్మ, అనిల్ శర్మ, నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





# వైద్య ఆసుపత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలి

- వైద్య కళాశాల పనుల పురోగతిపై అధికారులను ఆరా

**వనపర్తి, విశాల భారతి:** సెప్టెంబర్ 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా వనపర్తి జిల్లా వైద్య ఆసుపత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మర్రికుంట వద్ద నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మేఘారెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 9వ తేదీన వనపర్తి జిల్లాకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటించి వైద్య కళాశాల పక్కనే 602 పడకల ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు భవన నిర్మాణం జరిగేచోట స్థలం చదును చేసి శిలాఫలకం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, కళాశాల భవన గుత్తేదారుకు సూచించారు. అంతకుముందు వైద్య కళాశాల పనుల పురోగతిపై సమీక్షించారు. వైద్య కళాశాల నిర్మాణానికి నిధుల కొరత లేదని ఇటీవలే పెండింగ్ బిల్లు మొత్తం చెల్లించడం జరిగినందున త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. భవనం పూర్తి చేసేందుకు కాల గడువు విధించుకొని రోజుకు ఎంతపని చేయాలి ఎంత చేశారు అనేది నివేదిక రూపొందించి కలక్టర్ కు తనకు పంపించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. తరగతి గదులతో పాటు బాలుర, బాలికల వసతి గృహాలు డిసెంబర్ వరకు పూర్తి చేసి ఇవ్వాలని, అందుకు లేబర్ సంఖ్యను మరింత పెంచాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడ మొత్తం పూర్తి చేసి గేట్లు అమర్చాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు నిత్యం పర్యవేక్షణ చేస్తూ పనిలో వేగంతో పాటు నాణ్యత పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల డి. ఈ. సీతారామ స్వామి, తహసిల్దార్ చాంద్ పాషా, ఏ. ఈ, గుత్తేదారు తదితరులు ఉన్నారు.



# లక్ష్మీ ప్రసన్నను సన్మానించిన గ్రామస్తులు

**నూతనకల్, విశాలభారతి:** ఇటీవల పోచంపల్లిలో జరిగిన తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్స్ లో మొదటి బహుమతి అందుకున్న చిల్పకుంట్లకు చెందిన ఉప్పునూతల వెంకన్న మంజుల కుమార్తె లక్ష్మి ప్రసన్నను ఆ గ్రామ ప్రజలు శాలవా కప్పి పుష్పగుచు అందించి ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా అక్టోబర్ లో జరిగే నేషనల్ ఛాంపియన్స్ కి సెలెక్ట్ అయినందుకు గాను అందులో కూడా మొదటి బహుమతి అందుకోవాలా ఆకాంక్షించారు. క్రీడారంగంలో రాణిస్తూ తమ గ్రామానికి ఎంతో పేరు తెస్తున్నటువంటి లక్ష్మీ ప్రసన్న ని చూస్తే తమకు ఎంతో గర్వంగా ఉందని గ్రామస్తులు అన్నారు. గ్రామ ప్రజలు సన్మానించినందుకు తనకెంతో సంతోషంగా ఉందని లక్ష్మీప్రసన్న వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే మునుముందు అనేక పోటీల్లో పాల్గొని తమ ఊరికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవడంమై తన లక్ష్యమని లక్ష్మీ ప్రసన్న తెలియజేశారు.

# మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా
- క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి, విశాలభారతి:** మండలంలోని వావిలాల సబ్ స్టేషన్ వద్ద మంగళవారం బస్సులారీ ఢీకొన్న ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యుల వివరాలతో పాటు సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాద ఘటన తీవ్ర బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని అన్నారు. నిత్యం రోగులతో రద్దీగా ఉండే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించకుండా గైరాజరైన వైద్యులందరినీ సస్పెండ్ చేయాలని ఆదేశించారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం లేదని తెలిపారు. ఎంతమంది తనిఖీలు చేసిన వైద్యులు అందుబాటులో ఉండకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట అధికారులు, ఎస్ఐలు ప్రసన్న కుమార్, లింగారెడ్డి, పోలీసు సిబ్బంది, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ తదితరులు ఉన్నారు.



# మహబూబాద్ జిల్లాలో పర్యటించిన సీఎం

- ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది
- సీతారాం తండాలో ముంపు బాధితులను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**డోర్నకల్, విశాలభారతి:** ఆకేరు వాగు ఉధృతికి మరిపెడ మండలంలోని పురుషోత్తమాయ గూడెం బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం అయింది.పక్కనే ఉన్న సీతారాం తండలో నీరు చేరడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి వరద ఉద్రుక్తి ప్రాంతాలను పర్యవేక్షించి జల ప్రళయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల పరిహారం అందజేస్తామని,వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామన్నారు.వరదలో మృతి చెందిన పశువులకు 50వేల రూపాయలు మేకలు,గొర్లకు నష్టపరిహారం అందజేస్తామన్నారు. ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందజేస్తామని, తండావాసులు విలువైన భూమి పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు,విలువైన పత్రాలు తడిసి నాశనమైతే కలెక్టర్ ఆఫీస్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని అందజేస్తామన్నారు. ప్రజలు అధైర్య పడవద్దని అండగా ఉంటామన్నారు. త్వరితగతిన రహదారిని పునర్నిర్మానించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని,ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు మురళి నాయక్, రామచంద్రనాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్య మెగా శిబిరం నిర్వహణ

- కాచి చల్లార్చిన నీరు త్రాగండి.
- వైద్యాధికారి కారం మధు

**కరకగూడెం, విశాలభారతి:** మండల పరిధిలో గొల్లగూడెం గ్రామంలో మంగళవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కరకగూడెం ప్రభుత్వ వైద్యాకారి కారం మధు అన్నారు. ఈ శిబరంలో 122 మందికి చికిత్సలు అందించి,మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాకారి కారం మధు మాట్లాడుతూ.. వర్షాభావ కారణాలవల్ల గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిలువలు గుర్తించడం తద్వారా దోమలు అధిక సంఖ్యలో ఉత్పత్తి అవుతుండడంతో, దోమ కాటుకు గురై అనారోగ్య పాలవుతున్నారని ఆయన అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనేలా చూడాలని సూచించారు. ఐదేళ్లలోపు పిల్లలకు వచ్చే అనారోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల్లో విరేచనాలు అధికంగా కావడం లాంటివి జరిగినప్పుడు ముందస్తుగా వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ కుమార్,సెక్రటరీ విజయ్,పాఠశాల ఉపాధ్యాయులు గోపాలరావు, ప్రభుత్వ వైద్య సిబ్బంది పోలెబోయిన క్రిష్ణయ్య, పులి రమాదేవి, ఎఎన్ఎం సుజాత, నర్సింహారావు, ఆశలు సాంబలక్ష్మి, నర్సమ్మ, లక్ష్మిబాయి, పద్మ, స్వరూప,గ్రామస్తులు రంజిత్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీలను అక్రమిస్తే చర్యలు తప్పవు

- కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్

**కరకగూడెం, విశాలభారతి:** మండలంలో వ్యాపారస్తులు, గ్రామస్థులు కానీ డ్రెయినేజీలు అక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ నాగ ప్రసాద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారిపై డ్రైనేజీలను పరిశీలించిన ఆయన వ్యాపారస్తులతో మాట్లాడారు. డ్రెయినేజీ ఆక్రమణలతో నీటి నిల్వ వలన దోమలు వృద్ధి చెంద ప్రజలు రోగల బారిన పడుతున్నారని.. తక్షణమే డ్రెయినేజీలు తొలగించి పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. వాహనదారులు ఇరుకు రహదారి వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు. రెండు రోజులలో డ్రెయినేజీల ఆక్రమణ అరికట్టడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, గ్రామస్థులు, పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

- సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ డిమాండ్

**పాలకుర్తి, విశాలభారతి:** మండలంలోని వావిలాల రైస్ మిల్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ డిమాండ్ చేసింది. మంగళవారం రోడ్డు ప్రమాద విషయాన్ని తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య ఘటన స్థలాన్ని సందర్శించి పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రమాదానికి గురైన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్సు ప్రమాద ఘటన విచారకరమని అన్నారు. ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారని, వారికి ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆదుకోవాలన్నారు. పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు అందడం లేదని, దీంతో గ్రామీణ పేదలు వైద్యం సేవలు అందుకోలేక ఆర్థికంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో డాక్టర్ల రిక్రూట్మెంట్ చేయాలని, డిప్యూటేషన్లను రద్దుచేసి పాలకుర్తి ప్రజానీకానికి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేరుకే 24 గంటల ఆసుపత్రిగా ఉందని, గత పాలకులు 100 పడకల ఆసుపత్రిగా మారుస్తామని వాగ్దానం చేసి విస్మరించారని గుర్తు చేశారు. కనీసం పోస్టుమాష్టం సేవలు అందడం లేదని, జనగామ ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ఈ విషయంలో చర్యలు తీసుకొని పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా చూడాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కోరారు. వారి వెంట ఆ పార్టీ జిల్లా నాయకులు జీడి సోమయ్య, తాల్లపల్లి మల్లయ్య,మండల కార్యదర్శి కనకటి కళింగరాజు తదితరులు ఉన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

■ పోలీసుల అవగాహన



**ఇందల్ వాయి, విశాలభారతి:** ఇందల్వాయి మండలంలోని గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాలకు మేరకు ప్రజలకు ఈ భారీ వర్షాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిపించడానికి ఆటోలో పెట్రోలింగ్ ద్వారా ప్రతి గ్రామానికి వెళ్లి అక్కడ ప్రజలతో మాట్లాడి వారికి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఈ వర్షల కారణంగా అధిక నీరు ప్రవహించడం వలన పాటి తాండ బ్రిడ్జి దగ్గర రహదారి కొట్టుకు పోవడంతో ఆ దారిని మూసివేసి అక్కడ ఒక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చెయ్యడం జరిగిందని, అలాగే ప్రతి వరద నీరు చేరే ప్రాంతంలో రెండు గంటలకు ఒకసారి సందర్శించడం జరుగుతుందని అలాగే ఎవరైనా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్నట్లయితే వారిని అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని ఇందల్వాయి ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

# రూ. 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు



**ఆర్మూర్ విశాల భారతి** ఆర్మూర్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కే. విజయ ఆరోగ్యం బాగలేనందున,కాంగ్రెస్ నాయకులు విషయం తెలుసుకొని స్పందించి వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి శాస్త్ర చికిత్స గురించి తెలుపగానే వినయ్ రెడ్డి వెంటనే స్పందించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ ఓ సి 2,50,000 రూపాయలు ఇప్పించడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు సి ఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు

**ధర్పల్లి విశాల భారతి,:** ధర్పల్లి మండల కేంద్రంలో గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పెద్ద చెరువు నిండుకొని మంగళవారం అలుగు పాడడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా ధర్పల్లి చెరువు నిండికుండలా మారి అలుగు మారడం మొదలైన సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి బాలకృష్ణతో కలిసి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించామని, ఇలా చెరువులు నిండడం వల్ల ప్రజలకు ఎలాంటి డోకా లేదని రైతులు,గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి నాయకుడు జీర్ర మహిపాల్ మాట్లాడుతూ.. వర్షాలు అధికంగా కురడంతో నలబై ఏనిమిది గంటల్లో ధర్పల్లి ఊర చెరువు నిండి అలుగు పరాడంతో ప్రజలు ఎంతో ఆనందం ఉన్నారని గతంలో నెలరోజులు దాటిన చెరువు నిండకపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. నేడు వరుణ దేవుడి కరుణించి చెరువు నింపడంతో పంటలు బాగా పండి అందరు సుఖసంతోషంగా ఉండాలని బిజెపి పార్టీ తరపున కోరుకుంటున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి (ఎంపీడీవో) బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ ,గ్రామ కార్యదర్శి సైపోద్దిన్, బిజెపి నాయకులు జిర్ర మహిపాల్, నరేష్, వాటర్ మెన్ రాజేందర్, జలేంధర్, రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల మధ్యలో తిష్ట వేసిన వరద నీరు

■ దుర్వాసనతో పాటు దోమలతో విష జ్వరాలు

■ పలుమార్లు చెప్పిన పట్టించుకోని అధికారులు

**చిగురుమామిడి, విశాల భారతి:** మండలంలోని నవాబుపేట గ్రామంలోని 2వ వార్డులోని ఇళ్ల మధ్యలో వరద నీరు చేరి కుంటను తలపిస్తుంది. ఊరు మీద ఉన్న చెత్త చెదారం వచ్చి తమ ఇళ్ల మధ్యలో తిష్ట వేసిందని,దాంతోపాటు పారిశుధ్యం లోపించడంతో దోమలతో సతమతమవుతున్నామని ఆ వార్డు ప్రజలు లబోదిబోమంటున్నారు. ఇండ్ల మధ్యలో ఖాళీగా ఉన్న స్థలంలో చెట్లు, చిత్తడి పెరిగిపోవడంతో విషపురుగులు, పాములు, తెల్లతో ఇంటి నుండి బయట కాలు పెట్టాలంటే భయాందోళనకు గురవుతున్నామని కాశవేని రాజయ్య,గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,నాంపల్లి కొమురయ్యలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి ఇదే దుస్థితి నెలకొంటుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా అధికారులు తమ వైపు కన్నెత్తి చూడడం లేదని ఇనుగాల భూంరెడ్డి,మర్రి బాలయ్య,కూతురు లక్ష్మారెడ్డిలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఓట్ల కోసం వచ్చే నాయకులు అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. డ్రైనేజీలు లేని కాలనీలను గుర్తించి వచ్చే నెలలో నిర్మాణం పనులు చేపట్టి దోమలు ఈగలు వ్యాపించకుండా నిలువ నీరు,మురుగు నీరు ఉన్న ప్రాంతాల్లో రసాయనాల పిచికారి, ఆయిల్ బాయిల్స్ వేయాలని ప్రజలు కోరుతున్నారు.



# క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

**ఆర్మూర్, విశాల భారతి** నిజామాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి వాజీ ద్ హుస్సేన్ డొంకేశ్వర్ మండల కేంద్రంలో మంగళవారంరైతులు పండించిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆన్లైన్లో నమోదు చేసిన పంటలను సిబిఈ ద్వారా పరిశీలించారు. రైతు రుణమాఫీ కాని వారికి కుటుంబ సభ్యుల వివరాలను ఆఫ్ ద్వారా రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పరిశీలించారు. అర్హులైన రైతులకు రుణమాఫీ కచ్చితంగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జోష్ణ భవాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిసెరం భూమేష్ రెడ్డి, మండల విస్తీర్ణ అధికారులు మౌనిక, ప్రశాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

■ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో ఉండాలి

■ మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**బాల్కొండ, విశాల భారతి** ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో ఉండాలని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా నిండిన ఉత్తర తెలంగాణ వరప్రదయిని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల స్థితిగతులపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలించాలన్నారు.శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఆ రోజుల్లో లక్షల ఏకరలకు నీరు అందించే విదంగా ఆనాటి ప్రధాని నెహ్రూ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ కు శంకుస్థాపన చేసారని గుర్తు చేశారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు పూర్తిగా నిండి కలకల లడుతుందని, ప్రాజెక్టులోకి 2.30 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందని అన్నారు. రైతులకు ఖరీఫ్ సీజన్ పూర్తియే వరకు నీరు అందించే విదంగా ప్రణాళికలు తయారు చేసి నీరు అందిస్తామని తెలిపారు. అదే విధంగా వర్షాలు భారీగా కురుస్తున్న సందర్భంగా ఎస్సారెస్పీ పవర్ జనరేషన్ విభాగంలో 25 శాతం విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అన్నారు.విద్యుత్తు తయారు చేసేటప్పుడు పొల్యూషన్ లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులను అభినందించారు. పంట నష్టం జరిగిన రైతులకు అధికారులతో పర్యవేక్షించి నష్టపరిహారం అందిస్తామని ఎవరు అధైర్య పడవద్దని సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహిర్ బిన్ హందం,రాష్ట్ర వితనాభివృది చైర్మన్ అన్వేష్ రెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్,నాగేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ అరికెలా నర్సారెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగారెడ్డి,బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మెండోర మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి,వేల్పూర్ మండల అధ్యక్షులు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ఎడ్ల పొలాల అమావాస్య

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలంలో వివిధ గ్రామాలలో ఎడ్ల పొలాల అమావాస్యను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎడ్లను ముస్తాబు చేసి హనుమాన్ మందిరం చుట్టూ ప్రదక్షణలు చేశారు. ఎడ్ల ప్రతిమలను చేసి నైవేద్యాలు సమర్పించారు. పాడి పంటలు బాగుండాలని రైతులు వేడుకున్నారు.



# సీజనల్ వ్యాధులపై అవగాహన

**ఆర్మూర్, విశాలభారతి** నందిపేట మండలంలోని ఐలాపూర్ ఎస్సీ డిడి బాయ్స్ హాస్టల్ లో సీజన్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి రోజురోజుకు వ్యాపిస్తున్న తరుణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాలని వివరించారు. ఎస్సీ హాస్టల్ , నందిపేట్ మండల కేంద్రంలో పరిసరాలను పరిశుభ్రంగా చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది సి హెచ్ ఓ దేవన్న, పి హెచ్ ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్ సురేందర్, భాస్కర్, ఏఎన్ ఎం వనజ, జ్యోతి, రేణుక, ఆశ వర్కర్లు, హాస్టల్ సంక్షేమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆహారం పంపిణీ

■ గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు ఆహార పంపిణీ

■ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు ఆహారం పంపిణీ చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, ఆహార దానం కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి ఆదరిద్దాంఅన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ సేవకులు ఈగురపు భాస్కర్, బొజ్జపల్లి మహేందర్ పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్, వినయ్, కిషోర్,మల్లేష్,డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# వరద బాధితులకు నిత్యవసరల సరుకులు పంపిణీ



**నరసింహులపేట, విశాలభారతి:** పకిరాతండా గ్రామపంచాయతిలో ఉన్న బుడ్డి తండ మొన్న కురిసిన వర్షానికి సర్వం కోల్పోయి దిక్కు తోచని స్థితి లో ఉన్న వరద భాదితులకు మేము ఉన్నాము అన్ని మీకు అండగా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ప్రభుత్వం మీకు అన్నివిధాలుగా ఆదుకుంటుంది. మీరు దైర్యంగా ఉండండి తండ వాసులకు ధైర్యం కల్పించి వారికీ నిత్య వసర సరుకులు పంపిణి చేసిన నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకుల రమేష్ గారు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసోజు రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, జిల్లా నాయకులు ఎర్రి లింగారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాస్రు నాయక్, దేవీలాల్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసుకోవాలి

■ ముంపు ప్రాంతాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి

■ వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, విశాలభారతి:** త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం అన్ని విధాల ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోఎంపీడీవోలు, తహసిల్దారులతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బందికి విధుల కేటాయింపు వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఎన్నికలకు కేటాయించిన సిబ్బందికి తగిన విధంగా శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. భారీ వర్షాలు, వరదలకు జిల్లాలో దెబ్బతిన్న రోడ్ల విషయంలో స్థానికంగా పడిన గుంతలను పూడ్చాలని, అదేవిధంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని దీని విషయంలో పంచాయతీరాజ్ అధికారులు అంచనాలను రూపొందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్,డీఆర్డీఓ విద్యా చందన, సిపిఓ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎస్ఈ మహేందర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ డాకుసింగ్, డిసిహెచ్ రవిబాబు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, డిపిఓ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురి మృతి

■ ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ, పలువురికి తీవ్ర గాయాలు

■ ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, డీసీపీ

**పాలకుర్తి, విశాల భారతి:** మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘటనలో ముగ్గురు చనిపోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన పాలకుర్తి మండలంలోని వావిలాలలో చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు పాలకుర్తి నుంచి తొర్రూరు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. వావిలాల గ్రామంలోని సబ్ స్టేషన్ మూలమలుపు వద్ద ఎదురెదురుగా లారీ, ఆర్టీసీ బస్సు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో మహబూబ్ గర్ జిల్లా తొర్రూరు మండలం టీక్యా తండాకు చెందిన హేమాని (55), అతని భార్య బుజ్జి(52), పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఎండీ నసీమా (50) మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, డీసీపీ రాజమహేంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పరిశీలించారు. కాగా హేమానిబుజ్జి దంపతులక ఇద్దరు కుమారులు సోములు, సుమన్, కుమార్తె అరుణలు ఉన్నారు. ఇక నసీమాకు భర్త బడే సాహెబ్, ఇద్దరు కుమారులు ఉన్నారు.



# మొగిలి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి:** భీమ్గల్ మండల కేంద్రంలోని మొగిలి చెరువును మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చెరువు ప్రాంత కాలని వాసులతో మాట్లాడారు చెరువు క్రింది మాటు కాలువ పూర్తిగా కబ్జాకు గురి కావడంతో మొగిలి చెరువు నుండి వచ్చే వరద నీరు అయ్యప్ప నగర్,ఇతర ప్రాంతాలను జలమయం చేస్తుందని వివరించారు. చెరువు కట్టను పెంచి పటిష్టం పరుస్తామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇదివరకే కబ్జాకు గురైనా ప్రాంతాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించారని త్వరలోనే సరిహద్దులు తీసి అన్ని చర్యలు తీసుకొని మొగిలి చెరువును పునరుద్ధరణ చేస్తామని అన్నారు. అనంతరం బస్ స్టాండ్ ఆవరణం రోడ్డునీ బాల్కొండ ఇంచార్జ్ సునీల్ కుమార్ పరిశీలించారు. తేలికపాటీ వర్షానికి రోడ్డు బురదమయం అవుతుందని వ్యాపారస్తులు తెలపడంతో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ షబ్బీర్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహిర్ బిన్ హందం,రాష్ట్ర వితనాభివృది చైర్మన్ అన్వేష్ రెడ్డి,పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మండల అధ్యక్షులు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు జె.జె నర్సయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తక్షణ సాయం అందించాలి



**మరిపెడ, విశాలభారతి:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం సిఐటియు మండల అధ్యక్షురాలు సంపూర్ణ ఉల్లేపల్లి గ్రామంలో ముంపుకు గురైన అంగన్వాడి టీచర్ల ఇంటిని సందర్శించడం జరిగింది. ఉల్లేపల్లి గ్రామంలో కోటేశ్వరి, శ్రీలత ,కాంతమ్మ ఇల్లు ముంపుకు గురైన విషయాన్ని తెలుసుకొని మరిపెడ మండల సిఐటియు అధ్యక్షురాలు సంపూర్ణ వాళ్ళ ఇంటిని సందర్శించి, వారికి ప్రభుత్వం తక్షణ సహాయం కింద నిత్యవసర వస్తువులు అందించాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాంతంలో ఎప్పుడు వరదలు వచ్చినా ఇబ్బందులు తప్పట్లేదని భవిష్యత్తులో ఇలాంటి ఈబ్బందులకు తావు లేకుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## గీతంలో రీసెర్చ్ స్పేస్ ప్రారంభం

**పటాన్ చెరు,విశాలభారతి:**గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ (జీఎస్ టి)లోని ఇంజనీరింగ్ విభాగాల మధ్య ఆవిష్కరణలు, సహకారాన్ని పెంపొందించడానికి నెలకొల్పిన రీసెర్చ్ స్పేస్ ను జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) జనరల్ మేనేజర్ (పరిశోధనఅభివృద్ధి) ఎస్.కె. చౌరాసియా లాంఛనంగా ప్రారంభించారు. ఇది మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్, ఈఈసీఈ, సీఎస్ఈ విభాగాలకు ఉమ్మడి కేంద్రంగా పనిచేస్తుందని, ఆవిష్కరణ, పరిశోధనా నైపుణ్యాన్ని పెంచడానికి ఉపకరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికను అందిపుచ్చుకుని మంచి ఆవిష్కరణలు చేయడానికి దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆధ్యాపకులు, పరిశోధక విద్యార్థులకు చౌరాసియా సూచించారు. ఈ అధునాత రీసెర్చ్ స్పేస్లో ఇరవై అత్యాధునిక కంప్యూటర్లను నెలకొల్పామని, ఒక్కొక్కటీ 13వ తరం ఇంటెల్ కోర్ ఐ7 ప్రాసెసర్లతో 4.5 గిగా హెర్ట్జ్ సామర్థ్యం, 8 జీబీ రామ్ పనిచేస్తాయని, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ ని, రామశాస్త్రి వివరించారు. వినూత్న పరిశోధన, ఆచరణాత్మక అభ్యాసం ద్వారా ఇంజనీరింగ్ జ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ రీసెర్చ్ స్పేస్ ను అంకితం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రారంభోత్సవంలో పలు విభాగాల అధిపతులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షా లకు దెబ్బతిన్న ఇండ్లకు నష్టపరిహారం

- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెస్క్యూ టీమ్ లు అందుబాటులో ఉండాలి
- ఆర్డీఓలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె. శశాంక



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**రంగారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు , పూర్తిగా నష్టం జరిగిన ఇండ్ల వివరాలను సేకరించుట పై, చెరువుల ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయుటపై మంగళవారం జిల్లా కలెక్టర్ శశాంక ఆర్డీఓలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో దాదాపు 40 ఇండ్లు పాక్షికంగా, రెండు ఇండ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు గుర్తించామని, వీటికి సంబంధించి ఏ మేరకు నష్టం వాటిల్లిన వివరాలను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాక్షికంగా, పూర్తిగా ధ్వంసమైన ఇండ్ల నష్టపరిహారనికి సంబంధించిన నివేదికలు వెంటనే కలెక్టరేట్ కు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా నాలాల పరిసరాలను పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఆర్డీఓలు, తహశీల్దార్లు తమ పరిధిలోని ఏదైన విలువ గల ప్రభుత్వ భూమి ఉన్నట్లయితే వెంటనే వాటికి కంచె వేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని 100 చెరువులకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ పెండింగ్ లో ఉన్నాయని, ఇప్పటి వరకు 925 చెరువులలో 99 చెరువులకు మాత్రమే ఫైనల్ నోటిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 820 చెరువులకు ఫైనల్ నోటిఫికేషన్ పూర్తి చేయవలసి ఉన్నదని, వీటిని త్వరిత గతిన పూర్తి చేయడానికి వారానికి 30 నుండి 40 చెరువులను సర్వే నిర్వహిస్తే సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కోర్టు కేసులకు సంబంధించి ఆయా కోర్టులలో అధికారులు వెంటనే తగిన సమాచారం అందించి స్పందించాలని, వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో లాండ్ ప్రొటెక్షన్ అధికారి కె.ఎస్.బి. కుమారి, మండలాల నుండి తహశీల్దార్లు, ఆర్డీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాన్ని పట్టించుకునే వారేరి..?

- పంచాయతీ కార్యదర్శి లేక పోవడంతో పారిశుద్యం పడకేసింది
- గ్రామ సమస్యలు ఎవరితో చెప్పాలనీ గ్రామస్థులు నిరసన

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**యాచారం మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో గత ఏడు నెలల నుంచి సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో పరిపాలనకు ఇబ్బందిగా మారింది. దీనితో పాటు గ్రామానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేకపోవడం గ్రామంలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సమస్యలు పరిష్కరించే వారు లేకపోవడంతో గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీ కి కార్యదర్శి ని నియమించాలని మంగళవారం గ్రామస్థులు పంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి వ్యవస్థపక అధ్యక్షుడు గోడుకొండ్ల ప్రవీణ్ పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న యాచారం ఎంపీఓ శ్రీలత స్పందించి రానున్న పది రోజులలో పూర్తి స్థాయిలో పంచాయతీ కార్యదర్శి ని నియమిస్తానని హామీ ఇవ్వడం తో నిరసన ముగించారు. అనంతరం ఎంపీడీవో నరేందర్ రెడ్డికి పంచాయతీ కార్యదర్శులు నియమించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో తాండ్ర లక్ష్మయ్య, గుర్రం రాజేందర్ రెడ్డి, మాదం జంగయ్య, కట్టెల మహేందర్,మాదం రవి, గడ్డం రాజశేఖర్ గుడాల వెంకటేష్, చిట్టిపల్లి శ్రీనివాస్, బడే శ్రీకాంత్, మస్కురి శశిధర్, తదితరులు పాల్గొన్నారు.





## పేదలకు సేవ చేయడమే నాకిష్టం

- పుల్లూరి ఉపేందర్ గుప్త
- విద్యార్థినుల చదువులకు పుల్లూరి ఉపేందర్ గుప్త ఆర్థిక సహాయం
- విద్యార్థినులకు రూ.20వేల అందజేత

**ఎల్బీనగర్ విశాలభారతి:**దిల్ సుఖ్ నగర్ పీఅండ్టీ కాలనీకి చెందిన కరాటే మాస్టర్ తీగల శ్రీనివాస్ కిడ్నీలు చెడిపోయి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నాడు. శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ బంజారా320డీ రీజియన్ చైర్ పర్సన్ లయన్ పుల్లూరి ఉపేందర్ గుప్త, లయన్స్ క్లబ్ సభ్యులు జె.మురళీకృష్ణలు ముందుకు వచ్చారు. శ్రీనివాస్ ఇద్దరు పిల్లల చదువుల నిమిత్తం రూ.20వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా పుల్లూరి ఉపేందర్ గుప్త మాట్లాడుతూ బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తూ, వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా తీగల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా ఆయన పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. అదే విధంగా పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు పుస్తె, మెట్టెలు, నూతన వస్త్రాలు, నగదును తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేమని వివరించారు. దాతల నుండి ఎలాంటి సహాయ సహకారాలు తీసుకోకుండానే తన సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఆయన తెలిపారు. పేదలకు సేవ చేయడం తనకు ఇష్టమని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ సభ్యులు పుల్లూరి చరణ్ కుమార్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలపై దాడి సమంజసం కాదు

- బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి:**ఖమ్మం జిల్లాలో వరద బాధితుల పరామర్శకు వెళ్లిన తెలంగాణ ట్రబుల్ షూటర్ మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, ఇతర నేతలపై దాడి చేయడం సమంజసం కాదని బీఆర్ఎస్ నేత ఆదర్శ రెడ్డి అన్నారు. హరీష్ రావు కారుపై, అందులో ప్రయాణిస్తున్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజ్యసభ ఎంపీ రవిచంద్ర పై కాంగ్రెస్ వాళ్లు దాడికి పాల్పడడం హేయమైన చర్య అని చెప్పారు. బీఆర్ఎస్ నేతలపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలకు సాయం చేయటం చేతగాక, సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈ దాడికి తెగబడ్డారు అని మండి పడ్డారు. మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారికి భద్రత కల్పించాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. మరొక సారి ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా చూడాలని ఆదర్శ్ రెడ్డి కోరారు.



## వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- నందివనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్.

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజు నాయక్ ధ్వజమెత్తారు. మంగళవారం యాచారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. వరదలతో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వరదల సమయంలో బాధితులకు కేసీఆర్ అండగా నిలిచారని, స్వయంగా పరామర్శించి ధైర్యాన్ని నింపారని చెప్పారు. వరద బాధితులకు అండగా నిలిచిన హరీష్ రావు బృందంపై రాళ్ల దాడి చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధితులను ఆదుకోవాలని అన్నారు.



## కమ్యూనిటీ హాల్ పార్కు స్థలానికి శంకుస్థాపన

- మేయర్ అజయ్ యాదవ్

**విశాలభారతి, బోడుప్పల్:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ గాయత్రీ హిల్స్, వాసవి నగర్ కాలనీ లో పార్క్ శంకుస్థాపన చేసి అనంతరం వెస్ట్ జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్ మరియు పార్క్ స్థలానికి శంకుస్థాపన చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గౌడ్ గారు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి గారు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు,స్థానిక కార్పొరేటర్ రాసల వెంకటేష్ యాదవ్, దానగళ్ల యాదగిరి, కాంగ్రెస్ నాయకులు విశ్వం గుప్తా మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



## కమ్యూనిటీ మెడిటేషన్ సెంటర్ ప్రారంభం

**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ పట్టణంలోని మేరు సంఘం భవనంలో తెలంగాణ హైకోర్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మెడిటేషన్ సెంటర్ ను మంగళవారం నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో జరిగే చిన్న చిన్న వివాదాలతో ఏర్పడే సమస్యలతో బాధపడే వారికి మెడిటేషన్ దివ్య ఔషధం లాగా పనిచేస్తుందని అన్నారు. మెడిటేషన్ సెంటర్ ద్వారా ట్రైనింగ్ పొందిన సభ్యులతో కౌన్సిలింగ్ ఇప్పించి ఎలాంటి ఫీజులు చెల్లించకుండా చట్టరీత్యా చట్టబద్ధంగా సేవలు చేయడానికి ఏర్పాటు చేశారు. పరిష్కరించబడిన కేసులను డిఎల్ఎస్ఎ ద్వారా అవార్డులను సైతం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జడ్జి నజీమ్ సుల్తానా, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, ఏసీపి బస్వారెడ్డి, సిఐ రవికుమార్, మెడిటేషన్ ప్రతినిధులు బాబా గౌడ్, లయన్ నివేదన్ గుజరాతి, శంకర్ గౌడ్, పురుషోత్తం గౌడ్, తెడ్డు నరసయ్య, రవినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు అలర్ట్ గా ఉండాలి

- ఆర్మూర్ లో అధికారులతో సమీక్ష నిర్వహించిన బోధన్ ఎమ్మెల్యే

**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు అలర్ట్ గా ఉంటూ ప్రజలను సమన్వయం చేసుకోవాలి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు చేపట్టవలసిన సహాయ చర్యల గురించి వివరించారు. అదేవిధంగా చెరువులు ప్రాజెక్టులకు నీటి ఉధృతి అధికంగా రావడంతో చేపట్టవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించాలని అన్నారు. ప్రజలు రెవెన్యూ, పోలీస్ సిబ్బందిలకు సహకరించాలి.. అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సామర్థ్యాన్ని తెలుసుకొని దిగువకు ఎంత వదలాలి అని అన్నారు. ప్రాజెక్టులలో ఉన్న నీటి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ విడుదల చేయాలని సూచించారు. పక్కనే ఉన్న ఆదిలాబాద్ జిల్లాలోని కడెం ప్రాజెక్టును రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం సందర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, పుర చైర్పర్సన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్, చైర్మన్లు సుంకేట అన్వేష్ రెడ్డి, తాహేర్ బిన్ హందన్, పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, గడుగు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని కలిసిన కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, నవజీవన్ రెడ్డి

**ఎల్బీనగర్,విశాలభారతి:**జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలిని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బి.యన్.రెడ్డి నగర్,హయత్ నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మొద్దు లచ్చి రెడ్డి , కళ్లెం నవజీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కమిషనర్ ని కోరడం జరిగింది.

## ఈనెల 8న గుండె చికిత్స శిబిరం

**ఆమనగల్లు విశాలభారతి :** ఈనెల 8వ తేదీ ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రశాంత్ క్లినిక్ (డాక్టర్ వి. దామోదర్ రెడ్డి హాస్పిటల్) నందు మేడికవర్ ఆసుపత్రి హైదరాబాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గుండె చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, క్యాంప్ చైర్మన్ పసుల వెంకటరెడ్డి క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. గుండె సమస్యలతో బాధపడుతున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి తెలిపారు. గుండె చికిత్స శిబిరంలో ఈసీజీ, టు డి ఏకో పరీక్షలు ఉచితముగా నిర్వహిస్తున్నట్లు క్యాంప్ చైర్మన్ వెంకటరెడ్డి క్లబ్ పిఆర్వో పాషా తెలిపారు. లయన్ డయాగ్నటిక్ సెంటర్ కల్వకుర్తి యందు ఈ నెల 4, 5 తేదీల్లో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు బ్లడ్ శాంపిల్ తీసుకోబడును అన్నారు అవసరం ఉన్నవారు పడిగడుపున రావాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, క్యాంప్ చైర్మన్ వెంకటరెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు.

## వీధి దీపాలను ప్రారంభించిన చైర్మన్ పాండురంగారెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం నుండి ప్రణీత్ పనోరమ కాలనీ వరకు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రీట్ లైట్లను సోమవారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారుల్లో వీధి దీపాల ఏర్పాటుకు ప్రణాళిక బద్దంగా నిధులు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చౌటకూరి మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సంగీత్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానం

**ఆర్మూర్,విశాల భారతి** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన సంగీత్ కల్చరల్ అకాడమీ వార్షికోత్సవం సందర్భంగా అవార్డును ప్రధానం చేశారు. డొంకేశ్వర్ మండల కేంద్రనికి చెందిన పొగరిసంజీవ్, కళాకార రంగంలో, సామాజిక సేవా కార్యక్రమాలలో విశిష్ట సేవలందించినందుకు సత్కారం చేయడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన దడిగే పెంటన్నకు అన్నదాత సుఖీభవ అవార్డును అకాడమీ అధ్యక్షులు ఆష్టగంగాధర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఐఏఎస్ ముకుంద్, వైద్యాధికారి డా.ప్రతిమ రాజ్,సొన సొసైటీ సుజాత, గైని గంగారాం, రేంజర్ల రాజేష్, జై డి సుమన్ సంగీత్ కల్చరల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
బుధవారం,
04.09.2024
హైదరాబాద్


# వరద బాధితులకు విరాళాలు ఇచ్చిన సినీ తారలు



**నాన్నగారు నా నుదుటిన దిద్దిన తిలకం ఇంకా మెరుస్తూనే ఉంది..**

50 ఏళ్ల నుంచి నా నట ప్రస్థానం సాగుతూనే ఉంది- వెలుగుతూనే ఉంది.. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది.. ఈ ఋణం తీరనిది. ఈ జన్మ మీకోసం.. మీ ఆనందం కోసం. నా ఈ ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులలో బాధాతప్త హృదయంతో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు., తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నాను. రెండు రాష్ట్రాలలో మళ్ళీ అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

మీ... నందమూరి బాలకృష్ణ

**కోటి రూపాయల విరాళం ఇచ్చిన ఎన్టీఆర్**



తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో కొన్ని ప్రాంతాల ప్రజలు వరదల కారణంగా చాలా కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన వర్షా ల కారణంగా సంభవించిన ఈ వరదలతో ప్రజలు ఇబ్బందులను పడుతున్నారు. ఇలాంటి తరుణంలో తెలుగు రాష్ట్రాలకు సాయం అత్యవసరం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తన పెద్ద మనసుని, మానవత్వాన్ని చాటుకునే హీరో ఎన్టీఆర్ మరోసారి తన గొప్ప మనసుని చాటుకున్నారు. వరద బాధితులకు అండగా తనవంతు సాయాన్ని అందించటానికి ఆయన ముందుకు వచ్రచారు. వరదలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి చలించిపోయిన ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రూ.50 లక్షలు, తెలంగాణ రాష్ట్రానికి రూ.50 లక్షలు విరాళంగా అందించారు.







**50 లక్షలు తెలుగు రాష్ట్రాలకు విరాళం ప్రకటించిన త్రివిక్రమ్, నిర్మాతలు**

గత కొద్దిరోజులుగా అటు ఆంధ్ర, ఇట్లు తెలంగాణ రాష్ట్రాలు ప్రకృతి వైపరీత్యాలతో తల్లడిల్లుతున్నాయి. ఈ నేపథ్యంలో సంయుక్తంగా రు. 50 లక్షలు విరాళం ప్రకటించారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు ఎస్. రాధాకృష్ణ (చినబాబు), ఎస్. నాగవంశీ. ఏపీకి రూ.25లక్షలను, తెలంగాణకు రూ.25లక్షలు, ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. 'భారీ వర్షాల వల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఆస్తి, ప్రాణ నష్టాలు మమ్మల్ని ఎంతగానో కలచి వేశాయి. ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ మా వంతు సాయంగా చేయూత అందిస్తున్నాము.

**త్రివిక్రమ్, నిర్మాతలు ఎస్. రాధాకృష్ణ (చినబాబు), ఎస్. నాగవంశీ.**

**సిద్ధు జొన్నలగడ్డ తెలుగు రాష్ట్రాలకు రూ.30 లక్షలు విరాళం**

తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితుడైన కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ. హీరోగానే కాకుండా స్క్రీన్ ప్లే రైటర్, కో ఎడిటర్, క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఆయన తనేంటో ప్రూవ్ చేసుకున్నారు. రీసెంట్ గా టిల్లు స్క్వేర్‌తో ఘన విజయాన్ని సాధించారు. తోటివారికి తోచినంత సాయం చేయటంలో నిజ జీవితంలోనూ ఈయన ముందుంటుంటారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో కొన్ని చోట్ల ప్రజలు వరదలతో ఇబ్బందులు పడుతున్నారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. భీకరమైన నష్టం వాటిల్లింది. ప్రభుత్వాలు వారిని త్వరిత గతిన ఆదుకోవటానికి చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో సిద్ధు జొన్నలగడ్డ రెండు తెలుగు రాష్ట్రాలకు తనవంతు సాయం అందించటానికి ముందుకు వచ్చారు. ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.15 లక్షలు, తెలంగాణ రిలీఫ్ ఫండ్‌కు రూ.15 లక్షలు విరాళాన్ని అందించారు.

**'ఆయ్' AAY కలెక్షన్లలో 25 శాతం విరాళం**

నార్నే నితిన్ హీరోగా వచ్చిన ఆయ్ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అంజి కె. మణిపుత్ర దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించగా, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ఆగస్టు 15న విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది గోదావరి ప్రాంత నేపథ్యంలో తెరకెక్కిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించింది. ఆడియెన్స్, విమర్శకుల నుండి ప్రశంసలతో పాటు, మ్యాన్ ఆఫ్ మాస్ ఎన్టీఆర్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తండేల్ టీమ్ ఆయ్ యూనిట్‌ను అభినందించారు. ఈ చిత్రం ఇప్పటికీ మంచి ఆక్యుపెన్సీ, డీసెంట్ కలెక్షన్స్‌తో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబడుతోంది. ఈరోజు నుండి వారాంతానికి వచ్చే ఆయ్ కలెక్షన్లలో నిర్మాత వాటాలో 25% జనసేన పార్టీ ద్వారా వరద బాధితులకు అందజేస్తామని నిర్మాత బన్నీ వాస్, గీతా ఆర్ట్స్ ప్రకటించారు.

# శ్వాగ్' అక్టోబర్ 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్



కింగ్ అఫ్ కంటెంట్ శ్రీవిష్ణు వైవిధ్యమైన పాత్రలతో అదరగొడుతున్నారు. ఎంటర్టైన్మెంట్ తో ఆకట్టుకునే సబ్జెక్ట్‌లను బ్యాలెన్స్ చేయడంలో పేరుపొందిన శ్రీ విష్ణు సూపర్ హిట్ 'రాజ రాజ చోరా' తర్వాత డైరెక్టర్ హసిత్ గోలీతో తన సెకెండ్ కొలాబరేషన్ గా 'శ్వాగ్' తో అలరించబోతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా, మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ అప్‌డేట్‌తో వచ్చారు. దసరాకి దాదాపు 10 రోజుల ముందుగా అక్టోబర్ 4న 'శ్వాగ్' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. పండుగ సెలవులు సినిమాకు ఫేవర్ గా ఉండబోతున్నాయి. సినిమా విడుదలకు దాదాపు నెల రోజుల సమయం ఉంది. రెగ్యులర్ అప్‌డేట్‌లతో రావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. 'శ్వాగ్' పాజిటివ్ రిపోర్ట్స్ తో దూసుకుపోతోంది. పోస్టర్లు, ఫస్ట్ సాంగ్ , రేజర్ వీడియో, టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. యూనిక్ కంటెంట్ ప్రేక్షకులని ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ చిత్రంలో రీతూ వర్మ హీరో నటిస్తుండగా, మీరా జాస్మిన్, సునీల్, దక్షనాగార్కర్, శరణ్య ప్రదీప్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. వేదరామన్ శంకరన్ సినిమాటోగ్రాఫర్ కాగా, వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్ కాగ, నందు మాస్టర్ స్టంట్స్ నిర్వహిస్తున్నారు.

# ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షో



తమిళ చిత్రం 'విరాటు' తో 2014లో సినీ రంగ ప్రవేశం చేసిన ప్రగ్యా జైస్వాల్ తెలుగు లో కూడా అదే టైమ్ లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు లో మొదటి సినిమా మిర్చి లాంటి కుర్రాడు సినిమా నిరాశ పరిచింది. మొదటి సినిమా నిరాశ పరచినా కూడా 'కంచె' సినిమాలో నటించే అవకాశం ప్రగ్యాకు వచ్చింది. క్రిష్ దర్శకత్వంలో కంచె సినిమాలో మెగా హీరో వరుణ్ తేజ్ కి జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించింది. ఆ సినిమా తో ఒక్కసారిగా టాలీవుడ్ లో ఫేమస్ అయ్యింది. కంచె సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలో ప్రగ్యా అందానికి, నటనకు మంచి మార్కులు పడ్డాయి. కంచె సినిమా తర్వాత టాలీవుడ్ లో ప్రగ్యా వరుసగా ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ ఆమె ఎత్తు టాలీవుడ్ లో ఉన్న చాలా మంది యంగ్ హీరోల కంటే కాస్త ఎక్కువగానే ఉంది. దాంతో ప్రగ్యా తో నటించేందుకు చాలా మంది ఆసక్తి చూపించలేదు. కంచె తర్వాత ఆమె చేసిన సినిమాలు కొన్ని పర్వాలేదు అనిపించుకోగా, ఎక్కువ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. అయినా కూడా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. బాలయ్యకు జోడీగా నటించిన అఖండ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయినా కూడా ఆశించిన స్థాయిలో ఈమెకు ఆఫర్లు రాలేదు. సినిమాల్లో ఆఫర్లతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈమె అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అన్ని భాషల నెటిజన్స్ ప్రగ్యా జైస్వాల్ యొక్క అందమైన ఫోటోలకు ఫిదా అవుతూ ఉంటారు. నెట్టింట ఆమె షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా మరోసారి ప్రగ్యా జైస్వాల్ అందమైన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈసారి లేత గోధుమ రంగు లో ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షో కు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయిలో అందంగా ఉన్నా కూడా పాపం ప్రగ్యా జైస్వాల్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఖండ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈ అమ్మడు బాలకృష్ణ తో మరోసారి నటిస్తోంది. బాలకృష్ణ, బాబీ కాంబోలో రూపొందుతున్న సినిమాలో ఒక హీరోయిన్ గా ప్రగ్యా కనిపించబోతుందనే వార్తలు చాలా రోజులుగా వస్తున్నాయి. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన రాలేదు. సినిమా టైటిల్ ను ప్రకటించిన సమయంలో ప్రగ్యా పాత్ర గురించి మేకర్స్ ఒక క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. బాలయ్య 109వ సినిమాను ఇదే ఏడాది డిసెంబర్ లో విడుదల చేయాలని భావిస్తున్నారు. బాలయ్య సినిమా వచ్చిన తర్వాత అయినా ప్రగ్యాకు మళ్లీ వరుస ఆఫర్లు వస్తాయేమో చూడాలి.

# 35-చిన్న కథ కాదు' ఏడేళ్ళు నిలిచిపోయే సినిమా

**నిర్మాత సృజన్ యరబోలు**



నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్."35చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది."35చిన్న కథ కాదు"సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ యరబోలు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. ఫస్ట్ డిస్ట్రిబ్యూటర్ ని. ఓవర్సీస్ లో దాదాపు 70 సినిమాలని డిస్ట్రిబ్యూషన్ చేశాను. 2015లో స్టార్ట్ చేశాను. మొదటి సినిమా కంచె. అక్కడ నుంచి డిస్ట్రిబ్యూషన్ చేసుకుంటూ వచ్చాను. 'మను' సినిమాతో నిర్మాతగా మారాను. ఆ సినిమా సెప్టెంబర్ 6నే విడుదలైయింది. నా టెన్త్ ఫిలిం '35చిన్న కథ కాదు' కూడా సెప్టెంబర్ 6నే విడుదల కావడం ఆనందంగా వుంది. ఇప్పటివరకూ నేను చేసినవన్నీ కంటెంట్ బేస్డ్ ఫిలిమ్స్. కాన్సెప్ట్ తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ వుండే కథలు చేస్తూ ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాను. ఓ నాలుగు వందల కథలు విని అందులో ఓ ఐదు కథలు సెలెక్ట్ చేసుకున్నాను. ఆ ఐదు కూడా పూర్తి సంతృప్తిని ఇవ్వలేదు. ఏదైనా చేస్తే జనాలకు గుర్తుండిపోవాలి. క్లాసిక్ గా నిలిచిపోవాలి. మహానటి, జర్నీ, సీతారామం లాంటి కథ కోసం వెదుకుతున్న సమయంలో నాకు వచ్చిన కథ '35చిన్న కథ కాదు'. మదర్ సెంటిమెంట్ కి మించిన కమర్షియల్ ఎలిమెంట్ ఏది లేదు. ఇందులో అది అద్భుతంగా కుదిరింది. కథ, స్క్రీన్ ప్లే పెర్ఫెక్ట్ గా వుంటాయి. ఓ పెద్ద హీరో ఈ సినిమా చూసి వయసుతో నిమిత్తం లేకుండా అందరినీ థియేటర్ కి పంపించే కథ అని కాంప్లిమెంట్ ఇచ్చారు. అది నేను నమ్ముతున్నాను. సినిమా విడుదల తర్వాత టాక్ స్ప్రెడ్ అవుతుంది. వైల్డ్ ఫైర్ లా సినిమా అంతాట వ్యాపిస్తుంది. సినిమాని అందరూ వోన్ చేసుకుంటారు. ఇది థియేటర్ కోసం చేసిన సినిమా. తిరుపతి, అక్కడ ఓ ఇల్లు, స్కూల్ ఇలా ఓ బ్యూటీఫుల్ వరల్డ్ వుంటుంది. సినిమా చూస్తున్నపుడు ఆడియన్స్ కి ఆ వరల్డ్ లో వున్న ఫీలింగ్ కలుగుతుంది. దర్శకుడు నందు ఈ కథని చెప్పినపుడే నేను వెదుకుతున్న కథ దొరికేసిందనే ఫీలింగ్ కలిగింది. కథ విన్నప్పుడు ఎంత ఆనందంతో వున్నాను.. ఈ రోజుకి అదే ఆనందంతో వున్నాను. నేను మా అమ్మగారితో చాలా రిలేట్ అయ్యాను. నివేతని చూస్తే మా అమ్మనే గుర్తుకు వస్తుంది. సినిమాలో చాలా రిలేషన్షిప్స్, లేయర్స్ వుంటాయి. సినిమా చూస్తున్నపుడు ప్రతి ఒక్కరూ దేనికో ఒక ఎలిమెంట్ కి కనెక్ట్ అవుతారు. మన కథ అనిపించే సినిమా ఇది. చాలా రోజుల తర్వాత పిల్లల కోసం ఫ్యామిలీ అంత కలిసి థియేటర్ కి వెళ్లి పండగలా సెలబ్రేట్ చేసుకునే సినిమా ఇది.



# The GOAT ఆడియన్స్ డెఫినెట్ గా ఎంజాయ్ చేస్తారు

**: ప్రీరిలీజ్ ఈవెంట్ లో డైరెక్టర్ వెంకట్ ప్రభు**

దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ The GOAT (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో నేషనల్ వైడ్ గా ఈ సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. 'The GOAT' సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో డైరెక్టర్ వెంకట్ ప్రభు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. The GOAT మూవీ హోల్సమ్ ఎంటర్ టైనర్. థియేటర్స్ లో అందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. దళపతి విజయ్ ని చాలా కొత్తగా ప్రజెంట్ చేశాం. సెప్టెంబర్ 5న థియేటర్స్ లో సినిమా చూసి ఎలా వుందో చెప్పండి. విజయ్ గారు, ప్రశాంత్, ప్రభుదేవ, జయరాం ఇలా ఎంతోమంది బిగ్ స్టార్స్ తో పని చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. స్నేహ,లైలా, మీనాక్షి, యోగిబాబు, ప్రేమ్ జీ ఇలా హ్యూజ్ స్టార్ కాస్ట్ వున్న సినిమా ఇది. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ తో వర్క్ చేయడం ఇదే తొలిసారి. విజయ్ గారి సినిమా, అలాగే ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ 25వ సినిమాని డైరెక్టర్ చేయడం ఆనందంగా వుంది. ఏడాదిలో ఈ సినిమా చేశాం. ఇదే సినిమా హాలీవుడ్ లో చేస్తే చాలా టైం, బడ్జెట్ తీసుకుంటారు. ఇలా చేయడానికి రాజమౌళి గారే స్ఫూర్తి. ఆయనకి పెద్ద ఫ్యాన్. మైత్రీ మూవీ మేకర్స్ కి థాంక్ యూ. వారు ఈ సినిమాని రిలీజ్ చేయడం ఒక హానర్ గా భావిస్తున్నాను. సెప్టెంబర్ 5న సినిమాని థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి. బాలయ్య గారు సినీ పరిశ్రమలో యాభై ఏళ్ళు పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా వుంది. ఆయనకి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు. జై బాలయ్య. తెలుగు ఇండస్ట్రీలో 'GOAT' బాలయ్య గారు' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.